
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




శ్రద్ధాంజలి
స్నేహశీలి, మా మామ గారు
స్వర్గీయ శ్రీ పుట్టి వెంకట కృష్ణాజీ గారి
మరణం మా కుటుంబాలకు
తీరని లోటు, వారి ఆత్మకు శాంతి
కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ..
కుందేటి రమేష్
భవాని కాపరేటివ్ సొసైటీ, విజయవాడ



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 317 | ది. 1-3-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 317 | Date : 1-3-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


# బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటం

- 21కి చేరిన మృతుల సంఖ్య ● బాణసంచా పరిశ్రమలో ఇంకా కొనసాగుతున్న పేలుళ్లు'
- కాకినాడ జిల్లాలో పేలుడు ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబుకు వివరించిన అధికారులు
- బాధిత కుటుంబాలను ఆదుకుంటాం : చంద్రబాబు నాయుడు







**కాకినాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఏపీలోని కాకినాడ జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగింది. ఈ ఘటనం లో 21 మంది మృతి చెందారు. పేలుడు ధాటికి పంటపొలాల్లోకి మృతదేహాలు ఎగిరిపడ్డాయి. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. అడబాల వీరబాబు అనే వ్యక్తి పొలాల్లో చదును చేసి బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ 25 నుంచి 30 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నా రు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. ఇవాళ కూడా అధిక సంఖ్యలో మహిళలు బాణసంచా తయారీలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యాహ్నం తర్వాత బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. దాదాపు గంటకుపైగా పేలుళ్లు కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు. పరిమితికి మించి బాణసంచా తయారుచేయడం వల్లే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

**పూర్తిగా కాలిపోయిన మృతదేహాలు :** పేలుళ్లు సంభవించినప్పుడు భూకంపం వచ్చినంతగా శబ్దం విన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుళ్ల కారణంగా చుట్టుపక్కల గ్రామాలు భయాందోళనకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగ అలుముకుంది. స్థానికులు పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకునే సరికి చాలామంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కొందరి మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. 21 మంది చనిపోయినట్లు నిర్ధారించారు.

**మృతి చెందిన వారు :** మృతుల్లో ఇప్పటివరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నాని మృతి చెందారు.లివీరే

**ఘటనా స్థలం వద్ద బీతావహంగా పరిస్థితి :** పేలుళ్ల ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొలాల మధ్య బాణసంచా తయారీ కేంద్రం ఉండటం అక్కడికి ఫైర్ ఇంజన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. చాలాసేపటి వరకు పేలుళ్లు కొనసాగాయి. ఘటనా స్థలం వద్ద పరిస్థితి బీతావహంగా ఉంది. మంటల్లో కాలిపోయి తీవ్రంగా గాయపడి బాధితులను అతికష్టం మీద స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

**అధికారులకు చంద్రబాబు నాయుడు ఆదేశాలు :** కాకినాడ జిల్లాలో పేలుడు ఘటనపై అధికారులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. తక్షణం సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు ఏపీ సీఎం ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లాలని ఏపీ హోంమంత్రి అనితకు ఆదేశించారు. ఘటనాస్థలానికి వంగలపూడి అనిత బయలుదేరారు. ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు విజయనగరం జిల్లా పర్యటన ముగించి, ప్రమాద స్థలానికి చేరుకోనున్నారు.

**బాధిత కుటుంబాలను ఆదుకుంటాం :** చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా స్పందించారు. కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భాంతిని కలిగించింది.

## దురదృష్టకర సంఘటన : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు.

## కాకినాడ జిల్లా బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు.ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి
- పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి



**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్లు చోటుచేసుకుంటున్నట్టు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.


### గ్రామ పంచాయితీ కార్యాలయము-పెదమద్దాలి

పామర్రు మండలం

**టెండరు ప్రకటన**

తేది : 28-02-2026

కృష్ణాజిల్లా, పామర్రు మండలం, పెదమద్దాలి గ్రామ పంచాయతీ నందు 2026-27వ సంవత్సరమునకు అనగా ది.1-4-2026 నుండి 31-03-2027 వరకు మంచినీటి సరఫరా నిర్వహణ, వీధి లైట్స్ నిర్వహణ, పారిశుధ్య పనుల నిర్వహణ పనులు చేయుటకు మరియు బిల్లు కలెక్టర్ గారు లేన్నందున్న హౌస్ టాక్స్ బిల్స్ వసువులు చేయుటకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఏజెన్సీ ద్వారా 12 మంది వ్యక్తులను సప్లై చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది.07-03-2025వ తేదీ ఉదయం గం.11.00ల వరకు పెదమద్దాలి గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద పెదమద్దాలి గ్రామ పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడి అదే రోజు గం.11.30లకు హాజరైన టెండర్ దార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు టెండర్ షరతులు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. ఏ కారణము చేతనైన టెండర్లు వాయిదా వేయుటకు గాని రద్దు పరచుటకు గాని పంచాయతీ కార్యదర్శి కి పూర్తి అధికారము కలదు.

| వ.నెం | పని వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా నిర్వహణ, వీధిలైట్స్ నిర్వహణ, పారిశుధ్య పనులు నిర్వహణ పనులు చేయుటకు హౌస్ టాక్స్ బిల్స్ వసూళ్లు నిమిత్తం ఏజెన్సీ పద్ధతి పై 12 మంది వ్యక్తులను సప్లై చేయుట | రూ.10.000 |

గమనిక :- గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే పేమెంట్ చేయబడును.

సం/- శ్రీమతి జెస్సి శాంతి కుమారి, సర్పంచ్, గ్రామ పంచాయితీ-పెదమద్దాలి

సం/- శ్రీ సిహెచ్ బాపూజీ, సెక్రటరీ, గ్రామ పంచాయితీ-పెదమద్దాలి



### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, బాప్టిస్టునగర్, కత్తి రామయ్య వీధి, డోరు నెం.17-11-14రు కాపురస్తులు పునులూరి ప్రకాశరావు గారి కుమారుడు పునులూరి నందీప్ అను నేను విజయవాడలో ది.19-12-2018న జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.టి0864158 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌తో ఉన్నటువంటి ఫైల్ ది.18-02-2026వ తేదీన మా ఇంటి వద్ద నుండి గాంధీనగర్‌కు వెళ్లు సందర్భములో జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినయెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 8978924404


# సంక్షేమ పథకాలే పేదలకు ఆసరా

- సుపరిపాలన- ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం
- కర్నూలులో స్టేట్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
- మూడేళ్లలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి
- గత పాలనలో ప్రజలకే కాదు దేవుడికీ ద్రోహం
- విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు







**విజయనగరం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్ సహా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాన్సర్ సోకకుండా 15 ఏళ్ల లోపు బాలికలంతా విధిగా హెచ్ పీవీ టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావి వలసలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ , పేదల సేవల కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆడబిడ్డలు సర్వై కల్, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు దేశ వ్యాప్తంగా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ వల్లే ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇవి 63 శాతం ఉండగా మన రాష్ట్రంలో 68 శాతంగా ఉన్నాయి. ఏపీలో క్యాన్సర్ కేసులు 2021లో 29,379 నుంచి 2025కి 32,657కు పెరిగాయి. క్యాన్సర్ కేసుల్లో సుమారు 65 శాతం మహిళల్లో నమోదవుతున్నాయి. బ్రెస్ట్, సర్వై కల్ వంటి క్యాన్సర్లు మహిళల్లో అధికంగా ఉంటే, పురుషుల్లో నోటి క్యాన్సర్ ఎక్కువగా వస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా మారింది. ప్రతీ లక్ష మంది మహిళల్లో 15 నుంచి 20 మంది సర్వై కల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాక్సిన్ కు రూ.4 వేలు ఖర్చవుతుంది. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 3.45 లక్షల బాలికల వ్యాక్సినేషన్ కోసం రూ.14.11 కోట్లు వ్యయం చేస్తున్నాం. రాష్ట్రంలో 15 ఏళ్ల లోపు వయసున్న బాలికలు 3,45,377 ఉండగా, విజయనగరం జిల్లాలో 11,989 బాలికలున్నారు. వ్యాక్సినేషన్ కోసం రాష్ట్రంలో 1,645 కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేసి 16,912 సిబ్బందిని నియమించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**లక్షలో 18 మంది క్యాన్సర్ బారిన..** ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ కట్టడికి 90--70--90 వ్యూహాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి చెప్పారు. మనదేశంతో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ కలుషిత వాతావరణంతో పాటు మన అలవాట్లే దీనికి ప్రధాన కారణం. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలి. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. ఈ టీకాలు ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా వేస్తారు.

యువిన్ యాప్ ద్వారా ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను కేంద్రం పర్యవేక్షిస్తోంది. టీకా ఇచ్చాక 30 నిమిషాలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. దీని వల్ల ప్రమాదం ఉండదు. 15 ఏళ్ల వయసున్న బాలికలంతా ఈ వ్యాక్సిన్ వేసుకునేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజారోగ్యానికి రాష్ట్రంలో అధిక ప్రాధాన్యత..** రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విస్తృతంగా జరిపిస్తున్నాం. ఇప్పటివరకు 1.72 కోట్ల మందికి నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, 90.39 లక్షల మంది మహిళలకు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. నోటి క్యాన్సర్‌కు సంబంధించి 5,07,590 మందిని, బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించి 2,50,897 మంది, సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించి 3,40,154 మందిని రిఫర్ చేశాం. కర్నూలులో రూ. 50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. గత బడ్జెట్ కంటే 4 శాతం పెంచి ఈ బడ్జెట్ లో వైద్య ఆరోగ్య రంగానికి రూ.19305 కోట్లు కేటాయించాం. రాష్ట్ర బడ్జెట్ లో ఇది 6 శాతంగా ఉండటం ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వ ప్రాధాన్యతకు నిదర్శనం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. రూ.25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించేలా ఈ పాలసీ రూపకల్పన జరిగింది.

# నూతన జిల్లా "మార్కాపురం" కు "కాటమరాజు" పేరు పెట్టండి

- కలెక్టర్ కు అఖిల భారత యాదవ మహాసంఘ జాతీయ నేత పి ఎల్ పి యాదవ్ బృందము వినతి



**మార్కాపురం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు చారిత్రక సామాజిక న్యాయం పాటిస్తూ "కాటమరాజు జిల్లా" గా అధికారికంగా నామకరణం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు పి.ఎల్.పి. యాదవ్ మరియు కాటమరాజు గంగాభవాని దేవాలయ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ తదితరుల బృందం నూతన జిల్లా మార్కాపురం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా, ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ మార్కాపురం, కనిగిరి, ఎర్రగొండపాలెం మరియు గిద్దలూరు రెవెన్యూ డివిజన్లను కలుపుతూ నూతనంగా 'మార్కాపురం జిల్లా'ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముందుగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. అయితే, ఈ నూతన జిల్లాకు చారిత్రక, సాంస్కృతిక మరియు సామాజిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని "కాటమరాజు జిల్లా" గా నామకరణం చేయాలని రాష్ట్రంలోని యాదవ సమాజం మరియు అన్ని వర్గాల ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయన్నారు.. మా ఈ డిమాండ్ వెనుక ఉన్న చారిత్రక వాస్తవాలను మరియు ప్రజల మనోభావాలను తమరి దృష్టి కి తీసుకువస్తున్నాట్లు పి.ఎల్.పి. కలెక్టర్ కి తెలిపారు.

**1. చారిత్రక ప్రాధాన్యత:** కాటమరాజు 13వ శతాబ్దంలో ప్రస్తుత నూతన మార్కాపురం జిల్లా పరిధిలోని 'కనిగిరి' (ఎర్రగడ్డపాడు) ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలించిన మహా వీరుడు మరియు యాదవ రాజు. పశువుల మేత కోసం, పాడి రైతుల హక్కుల కోసం నెల్లూరు చోళులతో పాలేరు నది ఒడ్డున (పంచలింగాల వద్ద) చారిత్రాత్మక వీరోచిత పోరాటం చేసిన ధీశాలి కాటమరాజు అన్నారు

**2. సాంస్కృతిక వారసత్వం:** కాటమరాజు పరాక్రమం కేవలం ఒక కులానికి పరిమితమైనది కాదు, అది 'కాటమరాజు కథలు' (యాదవ భారతం) గా శతాబ్దాలుగా ఈ ప్రాంత జానపద కళల్లో, సుద్దుల గొల్లల గానాల్లో సజీవంగా ఉంది. ఇది తెలుగు నేల పౌరుషానికి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక కాటమరాజు అని వారు వివరించారు.

**3. లక్షలాది భక్తుల మనోభావాలు:** నేటికీ గంగ దొనకొండ ఉత్సవాలు మరియు ఎద్దుల ఊరేగింపులలో కాటమరాజును లక్షలాది మంది ప్రజలు కులమతాలకు అతీతంగా దేవుడిగా ఆరాధిస్తున్నారు. ఆ ప్రాంత సంస్కృతిలో "కాటమరాజు"పేరు పెనవేసుకుపోయి ఉందన్నారు.

**4. ప్రభుత్వ విధానం మరియు పూర్వ నిదర్శనాలు:** గతంలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక మరియు సామాజిక ప్రాముఖ్యత కలిగిన మహనీయుల, ప్రముఖ నాయకుల మరియు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను రాష్ట్రంలోని పలు జిల్లాలకు నామకరణం చేసి వారిని సముచితంగా గౌరవించిన నిదర్శనాలు అనేకం ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నామనీ వారు కలెక్టర్ కు వివరించారు. అదే విధానాన్ని మరియు సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, బడుగు బలహీన వర్గాలకు మరియు పాడి వృత్తిపై ఆధారపడిన యాదవ సామాజిక వర్గానికి చారిత్రక గౌరవం దక్కేలా నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా పేరును "కాటమరాజు జిల్లా" గా మార్చుతూ తక్షణమే అధికారిక గెజిట్ (జీ.ఓ.) విడుదల చేయాలని కోరారు. చరిత్రను గౌరవించే మీ ప్రభుత్వంలో, అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అయిన మా వీరుడి "కాటమ రాజు"కు సముచిత స్థానం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ,పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ బృందము కాటమ రాజు గురించి మరింత సమాచారం పేద వర్గాల కోసం,పశు సంపద కాపాడటం వారి తపన,పోరాటాలు తదితర సామాజిక అంశాలను కలెక్టర్ కు వివరించి, ప్రభుత్వ పెద్దలకు తమ డిమాండ్ తెలపాలని కోరారు.


### పాస్ పోర్ట్ పోయినది

కైకలూరు మండలం, పల్లేవాడ గ్రామానికి చెందిన వాసిపల్లి సుందరరావు తండ్రి గాస్పల్ రాజు అయ్యిన నా యొక్క పాస్ పోర్ట్ పల్లెవాడ నుండి తాడినాడ గ్రామం ప్రయాణం చేయుచుండగా మార్గమధ్యలో నా యొక్క పాస్ పోర్ట్ పోయినది. నా పాస్ పోర్ట్ నెంబర్ P 2275213 ఎవరికైనా దొరికిన యెడల క్రింది నా అడ్రస్ గాని, సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ లో గాని ఇవ్వవలసిందిగా కోరుచున్నాను.

నా అడ్రస్ :

వాసిపల్లి సుందర రావు, తండ్రి పేరు : గాస్పల్ రాజు, పల్లెవాడ గ్రామం. కైకలూరు మండలం.

ఫోన్ నెం. 7337229576

## ప్రత్యేక పూజలు నిర్వహించిన స్నేహ పౌల్ట్రీస్ ఎండి రామిరెడ్డి



**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా వేమిరెడ్డిపల్లి, ఏలూరు జిల్లా చాట్రాయి గ్రామాల స్నేహ పౌల్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక సూర్య దేవాలయంలో సంస్థ ఎండి రామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు సూర్య దేవాలయం ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు సారథ్యంలో ఎండికి ప్రత్యేక పూజలు అనంతరం వేదా ఆశీర్వాదాలు తోపాటు నూతన పట్టు వస్త్రాలు తో సన్మానించి పెద్ద ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా గోటేటిని త్వరలో ప్రారంభం చేయనున్న పౌల్ట్రీ స్ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## కొర్ల మండ నందు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ టీవీ ప్రసాద్



**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు అలియాస్ ఎన్ఎస్ టీవీ ప్రసాద్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు.

## సమస్యల సాధనకై పోరాడుతాం పద్మశాలి రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పెండెం రామకృష్ణ



**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** పద్మశాలి కుల బాంధవుల ఉద్యోగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ రాష్ట్ర ఉద్యోగుల అధ్యక్షులు పెండెం వెంకట రామకృష్ణ తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు జె శ్రీనివాసరావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆయన చెప్పారు.

## ఆర్యవైశ్యుల్లో కూడా 50 శాతం పేదలున్నారు

**-మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యన్నారాయణ**



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్ తవ్వా పూర్ణ చంద్రరావు నివాసానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్య నారాయణ కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయనను తవ్వా కుటుంబ సభ్యుల తో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ రాజశేఖర్,చామర్తి లోకనాథ్,బొమ్మిశెట్టి రామారావు,నారికిమిల్లి ప్రసాద్,వేత్స వెంకటేశ్వరావు,మిట్టపల్లి పద్మ లలితా, కపిలవాయి భగవతీతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో 50 శాతం పేదలు ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా చెప్పారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పలు నైపుణ్య ఉపకారణాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ పర్యవేక్షించి తమ ఆశీస్సులు అందించారు. తొలుత జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి ప్రధాన కారకులైన సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో హెచ్ ఎం రంగా శోభారాణి, లయన్ జగ్గవరపు రంగారెడ్డి, తోకల శ్రీరామమూర్తి టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు .

## రెడ్డి కార్తికేయ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరీయల్ ట్రస్టు మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**రౌతులపూడి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం మల్లంపేట గ్రామంలో బుల్లితెర హీరో రెడ్డి బుల్లబ్బాయి తనయుడు కార్తికేయ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మెగా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రాఘవ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, తుని నుండి మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నుండి వివిధ విభాగాల వైద్యులు పాల్గొని వైద్య సేవలు సలహాలు అందించారువ్యాధిగ్రస్తులుకు ట్రస్టు ద్వారా అనేక రకాల ఉచిత పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా రెడ్డి బుల్లబ్బాయి మాట్లాడుతూ స్థానిక గిరిజనులకు ఈ వైద్య శిబిరానికి వచ్చి ఉచితంగా పరీక్షలు జరిపించు కొని తద్వారా అన్ని విధాల మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు.

# విశ్వకవి హైస్కూల్ లో సిల్వర్ జూబ్లీ వేడుకలు

**-విద్యావిధానంలో వినూత్న మార్పు : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** విద్యా బోధనను సామాజిక బాధ్యతగా బావించి గత 25 సంవత్సరాలుగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న విశ్వకవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం ముఖర్జీ,అనిత అభినందనీయులని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం విశ్వకవి సిల్వర్ జూబ్లీ వేడుకలు హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని ఎస్.వి, కళ్యాణ మంటపం లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ఈ 25 సంవత్సరాల ప్రయాంలో విశ్వకవి విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి కృషిచేసి ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దారని అన్నారు. వారంతా డాక్టర్స్ , ఇంజనీర్స్,ప్రభుత్వ ఉద్యోగులుగా వివిధ రంగాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారని అన్నారు. ప్రైవేట్ ఆర్గనైజేషన్ లో స్కూల్ నడపటం మామూలు విషయం కాదన్నారు. విద్యార్థులు గమ్యం లేని జీవితాలను మార్చవద్దు. ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి ,దయాల రాజేశ్వరరావు ,స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్ర సాద్, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ నూలు నరసింహారావు, ఎం ఇ ఓ రామ్ బాలా సింగ్ , కొమ్మా విజయ్ ,డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కొండా రవి కుమార్ , అప్పా స్టేట్ ప్రెసిడెంట్ గుళ్లపూడి మోహనరావు, అప్పా డెమొక్రాట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ దుట్టా శివన్నారాయణ ,జమాతే ఇస్లాం ఇంఛార్జి షేక్ నసీర్, కాకులపాదు డి సి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ , చలసాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే యార్లగడ్డ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరి ంచాయి.కాగా ఉదయం విశ్వకవి హైస్కూల్ లో కొమ్మినేని ముఖర్జీ, అనిత దంపతులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

# పన్నులు ఎగవేత దారులపై జప్తు కైనా సిద్ధమే హిస్టరీ రిపీట్ చేయనున్న గ్రామపంచాయతీ




**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఇంటి పన్నులు,కులాయి చార్జీలు కట్టని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సర్వం సిద్ధమైనట్లు ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు. పన్నుల వసూళ్లలో చాకశక్యం చూపించనందున ఈవో కు జిల్లా పంచాయతీరాజ్ శాఖ నోటీసు జారీ చేసినట్లుగా విశ్వసినీ వర్గాల సమాచారం అందుతుంది. దెబ్బకు దెబ్బ అన్నచందంగా గోడకు కొట్టిన బంతి వలె అదే స్పీడ్ తో 1966 సంవత్సరాల కాలంలో పన్నులు వసూళ్లకు సహకరించని వారి పైన తొలి విడత మరియు మలి విడత నోటీసులు జారీ చేయడం తదనంతరం జప్తు చేసే ప్రక్రియ జరిగేది చరిత్ర పునరావృతం అవుతోందని తెలుస్తోంది. టిట్ ఫర్ టేట్ అన్నట్లు ఇంటి పన్నుల కట్టని వారిపై గజకర్ణ గోకర్ణ టక్కు తమార విద్యల సైతాన్ని సైతం ప్రదర్శించి వసూలు చేసేందుకు పథక రచన చేస్తున్నట్టు తెలుస్తోంది. స్వర్ణ పంచాయితీ కార్యక్రమంలో భాగంగా మన పంచాయతీ మనం ప్రేమించాలి అనే లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లాలంటే పారిశుద్ధ్యం ఆరోగ్యం వీధిలైట్లు కుళాయిలు సకల సౌకర్యాలను గ్రామపంచాయతీ అందించవలసిన పరిస్థితి ఉన్నది. నిరాటంకంగా ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం గ్రామపంచాయతీకి ఎంత ఉన్నదో అదే స్థాయిలో గ్రామపంచాయతీ కట్టవలసిన ఇంటి పనులు కుళాయి చార్జీలు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తమ ఇంటి పనులకు తానే రాజుగా బాధ్యతగా తమ కుటుంబ సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించే రీతిగానే ఇంటి పన్నులు కులాయి చార్జీలు కట్టినప్పుడు మాత్రమే గ్రామపంచాయతీ కూడా అదే స్థాయిలో విధులు నిర్వహించేందుకు పరమపద సోపానాలుగా అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధాను సారం ప్రతి ఒక్కరు అడుగు వేయాలని సర్వత్రా వినిపిస్తుంది.

# చేతి వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**-టైలర్ల సంక్షేమానికి చేయుత : అగ్బర్ బాబా**





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** అనాది కాలం నుండి సగటు మనిషి జీవనోపాధి కోసం చేతి వృత్తి ప్రాధాన్యత సంతరించుకొందని హనుమాన్ జంక్షన్ టైలర్స్ అసోషియేషన్ గౌరవాధ్యక్షులు మహమ్మద్ అక్బర్ షరీఫ్ సూపి అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శనివరం ఉదయం హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. ముందుగా టైలర్స్ ఆరాధ్య దైవం విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి చెందుతన్న గ్రామాలు పట్టణాలు నగరాలతో పాటు మనం కూడా అభివృద్ధి చెందాలన్నారు. సాంకేతిక రంగంలో టైలరింగ్ వ్యవస్థ ఎంతో పురోభివృద్ధి చెందిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా టైలర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి నరసింహారావు,వైస్ ప్రెసిడెంట్ తాడి శ్రీనివాసరావు,సెక్రెటరీ బిట్రా రవికుమార్,రెడ్డి లత, వీరంకి శ్రీనివాసరావు,కొమ్మూరి సాంబశివరావు,ఫటాన్ షరీఫ్, వాయిలాల శైలజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ముంగిటకే 'భరోసా'.. ఒక్కరోజు ముందే పెన్షన్ల పంపిణీ!

**కరప,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** పేదల సంక్షేమమే పరమావధిగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం దక్కాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన అందే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను, ఈసారి ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారుల చెంతకు చేర్చింది. మార్చి 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో, లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం ఉదయమే పంపిణీ ప్రక్రియను ముమ్మరంగా ప్రారంభించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరప, కాకినాడ రూరల్ మండలాల్లో ఈ పంపిణీ సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల తలుపు తట్టి మరీ పింఛన్ సొమ్మును అందజేశారు. కరపలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి దేవు వెంకన్న ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని వృద్ధులు, వితంతువులకు నేరుగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తోందని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ మొత్తాన్ని ప్రతి నెలా ఠంచనుగా అందిస్తున్నామని స్పష్టం చేశారు.



"అవ్వాతాతల కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఈ పింఛన్ ఒక ఆర్థిక భరోసా మాత్రమే కాదు, వారు సమాజంలో గౌరవంగా బతికేలా చేసే ఆత్మవిశ్వాసం" అని వారు పేర్కొన్నారు. కొవ్వాడలో జరిగిన పంపిణీ కార్యక్రమంలోనూ లబ్ధిదారులు తమ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో పింఛన్ కోసం పడిగాపులు కాసే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి చొరవతో తమ కష్టాలు తీరాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి గంగాధర్, కోన వెంకటలక్ష్మి, కరెడ్ల సురేష్, పేపకాయలు సూరిబాబు, కమ్మ శ్రీను, కొవ్వాడ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, దేంగేటి వెంకటరమణ, కాదా చిన్న, బోళ్ల సత్యనారాయణ, రాయుడు కామేష్, గుమ్మిడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సి వి రామన్ జయంతి వేడుకలు..

**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట హై స్కూల్ నందు సీవీ రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మానవాళి మనుగడకు సైన్స్ ఎంతో దోహదపడుతుందని ప్రతి ఒక్కరు శాస్త్రవేత్తలుగా ఎదగాలని మద్దాయిగుంట ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు తెలిపారు. సివి రామన్ కనుగొన్న కాంతి వెక్షేపన సిద్ధాంతం ద్వారా నోబుల్ బహుమతి లభించిందని పాఠశాల దశ నుంచే ప్రతి విద్యార్థులు ప్రశ్నించే అలవాటును పెంపొందించుకోవడం నూతన ఆవిష్కరణలు కనుగొనబడతాయని ఎంతో మంది శాస్త్రవేత్తల జీవితాల నుంచి మనం తెలుసుకోవాలి జీవశాస్త్రమైన,భౌతిక శాస్త్రం,, వైద్యశాస్త్ర, సాంకేతికశాస్త్ర లో ఎన్నో నూతన పోకడలు వస్తున్నాయని ఆధునిక శాస్త్ర విషయాల



పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ పెట్టి ఉన్నత స్థితికి ఎదగాలని సైన్సు ఉపాధ్యాయులు టీ తులసి భాస్కర్ తెలపగా, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు కే నవ్య మంచి ఆరోగ్యం కోసం సమతుల ఆహారం, ఆకుకూరలు, తాజా పళ్ళు తినడంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేస్తూ, గొప్ప శాస్త్రవేత్తల జీవితాలను అధ్యయనం చేయడం ద్వారా ఉన్నత స్థితిని పొందచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పి నాగేంద్రరావు, జై పద్మ, పిఎస్ హెచ్ఎంటి యువరాజు తదితరులు పాల్గొన్నారు. వ్యాసరచన క్విజ్ లాంటివి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ కు ఏపి ఎన్జిజీఓ నేతల అభినందనలు





**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులై శనివారం పదవీ బాధ్యతలు చేపట్టిన జి.సాయి ప్రసాద్ ను ఏపీ ఎన్ జి జి ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ నేతృత్వంలో పలువురు నాయకులు రాష్ట్ర సచివాలయం లో ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం విద్య వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక తదితర రంగాల పాటు అన్ని రంగాలలో అభివృద్ధి గణనీయంగా మెరుగుపడేలా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు సుపరిపాలన ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు ఉద్యోగులు అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్ జి జి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, కోశాధికారి భారతి ప్రసాద్, ఉపాధ్యక్షులు షరీఫ్, జానీ బాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జానకి, సుబ్బారెడ్డి, సరస్వతి, రాజనీష్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ రాజ్యలక్ష్మి, ఏలూరు జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి రమేష్, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, అమరావతి క్యాపిటల్ సిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నుపాటి శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ దాసు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం




**పెడన,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక విశ్వభారతి హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.గౌరీ ప్రసాద్ మాట్లాడుతూ 1986లో భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని, 2026 ఫిబ్రవరి 28న సైన్సులో మహిళలు: " వికసిత్ భారత్ ను ఉత్ప్రేకపరచడం" అనే అంశం తో ఈ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలియజేశారు. 6,7,8,9 తరగతుల విద్యార్థులకు సైన్స్ సబ్జెక్ట్ పై క్విజ్, జి.కె పోటీలను నిర్వహించి విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ రాంబాబు వి జే పార్వతీ లు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించండి.... పంచాయతీ అభివృద్ధికి సహకరించండి - ఈవో చంద్రశేఖర్ రెడ్డి

**చంద్రగిరి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** చంద్రగిరి పంచాయతీకి చెల్లించవలసిన పనులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ షాపులకు సంబంధించిన ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 28వ తేదీ ఆఖరి రోజుగా గుర్తుంచుకొని లైసెన్స్ ఫీజులు చెల్లించాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా మార్చి 5వ తేదీ లోపు ఇంటి పన్నులు చెల్లించాలని ఆయన కోరారు .ఆ మేరకు గడువులోపు చెల్లించని పక్షంలో అపరాధనుసంతో చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలిపారు. కావున పంచాయతీలోని ప్రజలు, షాపు యజమానులు గడువు తేదీలోగా పన్నులను చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణమునకు 50వేల ఒక్క రూపాయి విరాళం



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామం లో నూతనముగా నిర్మితమవుతున్న శ్రీహరిహర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణమునకు మల్లవల్లి మోడ్రన్ ఇండస్ట్రియల్ పార్క్ లో హరిత ట్రాన్స్ ఫార్మర్స్ కంపెనీ అధినేత తాడపనేని మురళీధర్ శ్రీమతి అన సూర్య దేవి 50,001/-రూపాయలు విరాళంగా అందించి నారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ హరిహర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## విద్యార్థులలో సామాజిక దృక్పథం పెంచేందుకే " సైన్స్ ఎగ్జిబిషన్లు"



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ):**బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నోబెల్,భారతరత్న పురస్కార గ్రహీత సీ.వి.రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.కవిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ భౌతికశాస్త్ర ఆచార్యులు జి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1987 నుండి ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నినాదం "విజ్ఞానశాస్త్రంలో ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం" అని పేర్కొన్నారు.రామన్ ప్రభావం ప్రాముఖ్యతను వివరించి,కాంతి పరిక్షేపం ద్వారా పదార్థాల రసాయన నిర్మాణం గుర్తించవచ్చని తెలిపారు.రామన్ స్పెక్ట్రోస్కోపీ రసాయన,వైద్య,నానో టెక్నాలజీ రంగాల్లో ఉపయోగకరమని చెప్పారు.1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న తొలి ఆసియా శాస్త్రవేత్తగా సీ.వి.రామన్ నిలిచారని గుర్తుచేశారు.బెంగళూరులో రమణ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్థాపించి పరిశోధనలకు పునాది వేసినట్లు వివరించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో సైన్స్ ఎగ్జిబిషన్లు,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యప్రకాశ్,డాక్టర్ అనురాధ,జ్యోతిర్మయి,శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**కాప్రా గాంధీనగర్ లో రూ 50లక్షల నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న**

## మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏ ఎం సి వైస్ చైర్మన్ శ్రీ విట్టల్ నాయక్.**

**కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు.**



**కాప్రా, ఫిబ్రవరి 28:(వార్తా ప్రభ)**కాప్రా డివిజన్లోని గాంధీనగర్ లో ఈరోజు రూ50 లక్షల వ్యయంతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ గారు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కాప్రా డివిజన్ అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి విశిష్ట సేవలు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలో కాప్రా డివిజన్ అభివృద్ధి బాట పట్టిందని తెలుపుటకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే సూచికలని ఈ సందర్భంగా విఠల్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, లోక్సత్తా రాష్ట్ర నాయకులు బి. శివరామకృష్ణ, సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి,జి. సత్యనారాయణ,తన్నీరు శ్రీహరి,రిజ్వాన్ ఖాన్,సత్తిరెడ్డి,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్, మనోజ్ కుమార్, దయాకర్, విజయ్, కన్నా తదితరులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎన్ మహేష్, బి మోహన్ మరియు గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గాంధీనగర్ యూత్ అసోసియేషన్ల అధ్యక్షులు మరియు ప్రతినిధులు, ఎన్. మహేష్, జి. సత్యనారాయణ, తోటకూర శ్రీకాంత్, ఎన్. దశరథ్, జి. బాలయ్య, జి. సత్తయ్య, ఎన్ పద్మారావు, జి నరసింహ, బి నరసింగరావు, రామకృష్ణ, జి. సుధాకర్, ఎన్. యాదయ్య, జి రాజు, యం. ప్రసాద్, జి. కృష్ణ, బి. సాయి కృష్ణ, జి. సత్యనారాయణ, బి. రాకేష్, ఎన్. బాలకృష్ణ, గిరి, జి. కార్తీక్, డి. లక్ష్మీనారాయణ, అనిల్, ఎన్ మహేష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

**శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధులు నిర్వహించే పోలీసు వర్గాలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి - డా.నవీన్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ):**మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధులు నిర్వర్తించే సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ సూచించారు.ఆసియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ నెఫ్రాలజీ అండ్ యురాలజీ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం రక్త, మూత్ర పరీక్షలు,షుగర్, రక్తపోటు,కిడ్నీ పనితీరును సూచించే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించింది.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ రక్తంలో క్రియాటినిన్,సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. కిడ్నీల ఆరోగ్యానికి తగినంత నీరు త్రాగడం,ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం,క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరమని సిబ్బందికి సూచించారు.

## అంగన్వాడీ కేంద్రంలో వెల్లివిరిసిన సంబరాలు!!

● శ్రీమంతం, అన్నప్రాసన వేడుకలు ఘనం ● అంగన్వాడీయే పిల్లల తొలి బడి ● పౌష్టికాహారం - ఆరోగ్యానికి సోపానం ● అంగన్వాడీల అభివృద్ధికి పూర్తి సహకారం ● 41వ డివిజన్ కార్పోరేటర్ మార్కపురి సూర్య





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**డివిజన్ లోని అంగన్వాడీల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని 41వ డివిజన్ కార్పోరేటర్ మార్కపురి సూర్య అన్నారు. ఈ మేరకు శనివారం డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం, అన్నప్రాసన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్పోరేటర్ మాట్లాడుతూ......అంగన్వాడీ కేంద్రాలలో ఇలాంటి సామాజిక వేడుకలు నిర్వహించడం వల్ల కేంద్రానికి వచ్చే పిల్లల సంఖ్య పెరగడమే కాకుండా, గర్భిణీలు పౌష్టికాహారం కోసం కేంద్రాలకు రావడానికి ప్రాధాన్యత ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్న అంగన్వాడీ టీచర్లను అభినందిస్తూ, భవిష్యత్తులో విద్యార్థుల నమోదును మరింత పెంచాలని వారు సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి కావాల్సిన ఎటువంటి మౌలిక సదుపాయాలనైనా కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించే బాధ్యత తనదేనని కార్పొరేటర్ సూర్య హామీ ఇచ్చారు. గర్భిణీలు సక్రమంగా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని, ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మరిన్ని నిర్వహించాలని వారు కోరారు. ఈ వేడుకలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు జమున, శిరీష, ఎన్జీవో ప్రతినిధి లిటిల్, మార్కపురి ప్రసన్న లక్ష్మితో పాటు పలువురు అంగన్వాడీ టీచర్లు, తల్లులు, కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతోనే ఉజ్వల భవిష్యత్తు!!

● రామన్ ఎఫెక్ట్ స్ఫూర్తితో.. విజ్ఞాన బాటలో విద్యార్థులు ● కళాశాల ప్రాంగణంలో మిన్నంటిన ఉత్సాహం ● ఘనంగా నేషనల్ సైన్స్ డే ● సైన్స్ ద్వారానే మూఢనమ్మకాలను తరిమికొట్టగలం ● వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు సూచించారు. ఈ మేరకు శనివారం కళాశాలలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.....శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని దిశా నిర్దేశం చేశారు. సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజును జరుపుకుంటామని, నిత్య జీవితంలో సైన్స్ పోషించే పాత్ర కీలకమని లెక్చరర్లు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కిరణ్మయి, విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా, అధిక సంఖ్యలో పాల్గొని సైన్స్ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. విజ్ఞాన శాస్త్రం ద్వారానే సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలవచ్చని, ప్రతి విద్యార్థి పరిశోధనాత్మక ఆలోచనలను అలవర్చుకోవాలని ఈ వేడుకల ద్వారా సందేశం ఇచ్చారు. వివిధ రకాల ప్రయోగాలు, ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం విజ్ఞాన గనిలా విరాజిల్లింది. చివరగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సేవా పథంలో గోదావరిఖని స్ఫూర్తి!!

● కొత్త సారధుల బాధ్యత
● అధ్యక్షుడిగా కోదాటి ప్రవీణ్ ఏకగ్రీవ ఎన్నిక



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి 2026-2027 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జరిగిన సభ్యుల సమావేశంలో క్లబ్ నూతన అధ్యక్షుడిగా కోదాటి ప్రవీణ్, సెక్రటరీగా ఎతిరాజు సురేష్, ట్రెజరర్‌గా రవీందర్ లు ఎన్నికైనట్లు ప్రస్తుత బాధ్యులు మామిడిపల్లి శ్రీధర్, కొల్లూరి విజేందర్, కొలిపాక సతీష్ కుమార్ అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ నార్ల ప్రసాద్‌తో పాటు ముఖ్య సభ్యులు రమణారావు, జయప్రకాష్ చావ్డా, శేగంటి నరేష్, గుంత వినోద్ పాల్గొన్నారు. సమాజ సేవలో క్లబ్ స్ఫూర్తిని చాటుతూ నూతన కార్యవర్గం చురుకైన పాత్ర పోషించాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్ మెంబర్స్ గోపాల్ రావు, రాజు, మల్లిఖార్జున్, రత్నాకర్, అజీం, ప్రవీణ్, సతీష్, గంగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాదిలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఐక్యమత్యంతో క్లబ్ అభివృద్ధికి తోడ్పడతామని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ ప్రమాణం చేశారు.

## రామగుండం అభివృద్ధికి బాటలు!!

● 100 కోట్ల నిధులతో పనుల జోరు ● నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి కావాలి ● మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి కావాలి అని రామగుండం నగరపాలక సంస్థ అధికారులను మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. ఈ మేరకు శనివారం టీయూఎఫ్ఐడీసీ నిధులు 100 కోట్ల రూపాయల భారీ అంచనా వ్యయంతో నగరంలో చేపడుతున్న వివిధ పనుల్లో భాగంగా, లక్ష్మీ నగర్‌లో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచాలని, వచ్చే మార్చి నెలాఖరులోపు అన్ని పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పనులు ముగిసే వరకు ప్రజలు కాస్త ఓపికతో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంట పలువురు స్థానిక కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ ఈఈ పి.వి. రామన్, ఏఈ చంద్రమౌళి, ఇతర అధికారులు పాల్గొని పనుల పురోగతిని సమీక్షించారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేసి నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని మేయర్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఆకట్టుకున్న ఖాదీ మేళ 2026 సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ):**మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఖాదీ మేళా--2026 సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భరతనాట్యం, ఆంధ్రనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.చెన్నై నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి పూర్ణిమ "ఆవిర్భావ -- ది మానిఫెస్టేషన్ ఆఫ్ ఎల్లమ్మ" అంశాన్ని భావప్రధానంగా ఆవిష్కరించి ప్రశంసలు అందుకున్నారు.అనంతరం రేఖ గరిష్యకృతి శిష్య బృందం ఆంధ్రనాట్యంలో కుంభహారతి, అలరింపు,వినాయక కౌతం, శాంతి సహిత,నృత్యతి నృత్యతి ,సామగాన ప్రియే, మంగళా లయ,తిల్లాన అంశాలను యాష్మిత,మోక్షిత, సాన్విక,శోభా, సాయి అనన్య రెడ్డి, రాధాకృష్ణ,సమంత, ప్రణతి,షణ్ముఖ,ఉజ్వల తదితరులు సమన్వయంతో ప్రదర్శించి మెప్పించారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఆలిండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సమావేశం



**మల్కాజిగిరి ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆలిండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సమావేశం శనివారం సికింద్రాబాద్ లో జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ నిర్మల రాజారాం, నారాయణ స్వామి, డాక్టర్ సీ హెచ్ పద్మ, ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ రావు, జనరల్ సెక్రటరీ పీ. యుగంధర్ ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఆరోగ్య సమస్యలు, మందుల కొనుగోలు, పంపిణీ విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. 80 ఏళ్ళు పైబడిన సభ్యులు ఆర్. లక్ష్మయ్య, జెడ్ ఆర్ యు సీ సీ సభ్యులు నూర్ అహ్మద్ అలీ పలువురు సభ్యులను శాలువాతో సత్కరించగా నిర్మల చేతి కర్రలను అందచేశారు

## క్షేమంగా వెళ్దాం - సురక్షితంగా వద్దాం!!

● డ్రైవింగ్‌లో క్రమశిక్షణే ప్రాణ రక్షణ
● గమ్యం చేరే వరకు అప్రమత్తత అవసరం
● డిఫెన్సివ్ డ్రైవింగ్ - ప్రమాదాల నివారణకు మార్గం
● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**క్షేమంగా వెళ్దాం - సురక్షితంగా వద్దాం అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సింగరేణి ఉద్యోగులకు పలు రోడ్డు భద్రత సూచనలు చేశారు. ఈ మేరకు శనివారం సింగరేణి వీటీసీ కార్యాలయం ఆవరణలో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి హాజరై, రహదారి భద్రత అలాగే ప్రమాదాల నివారణపై సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో, డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన మెళకువలను, అప్రమత్తతను ఆయన వివరించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని, ముఖ్యంగా ఇతర వాహనదారుల తప్పులను కూడా గమనిస్తూ సురక్షితంగా ప్రయాణించడమే డిఫెన్సివ్ డ్రైవింగ్ ముఖ్య ఉద్దేశమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, డ్రైవింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకున్నారు. కేవలం వేగం మాత్రమే కాకుండా, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా సూచించారు. చివరగా, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి రహదారి ప్రమాదాల రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కాలనీ సమస్యలకు స్పందించిన.... పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయం.

**కాలనీ అభివృద్ధి, భద్రతే ధ్యేయం.**

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గాంధీనగర్ వాసులు.**



**కాప్రా, ఫిబ్రవరి 28: (వార్తా ప్రభ)**కాలనీ భద్రతే ధ్యేయమని అభివృద్ధి, స్వచ్ఛత, కాలనీలోని ముఖ్యమైన అంశాలని న్యూ గాంధీనగర్ కాలనీ అధ్యక్షుడు జి. నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల న్యూ గాంధీనగర్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు స్పీడ్ బ్రేకర్ల సమస్యపై కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించగా తక్షణమే స్పందించిన కుషాయిగూడ పోలీస్ సిబ్బందికి సిఐ భాస్కర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు నరేష్ కుమార్ మాట్లాడుతూ కాలనీలో దొంగతనాల లాంటి సమస్యలు, రాష్ డ్రైవింగ్ తదితర రోడ్డు భద్రత ప్రమాణాలు కు అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టిన పోలీస్ సిబ్బందికి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి. శ్రీకాంత్ (మాజీ అధ్యక్షులు), సుధీర్, శ్రీకాంత్, సాయికుమార్, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఇరాన్ పై ఇజ్రాయెల్-అమెరికా దాడి.. ఇక యుద్ధమే!

ప్రపంచం ఆందోళన చెందుతున్నట్లే.. అనుకున్నంత అయింది... ఇరాన్ పై ఇజ్రాయెల్ దాడికి దిగింది.. అది కూడా అమెరికా అండతో..! తన చేతికి మట్టి అంటకుండా అన్నట్లుగా.. నేరుగా కల్పించుకోకుండా ఇజ్రాయెల్ ను కలుపుకొని శత్రుదేశమైన ఇరాన్ ను అమెరికా టార్గెట్ చేసింది. శనివారం ఇజ్రాయెల్... ఇరాన్ రాజధాని టెహ్రాన్ పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. దీన్ని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ధ్రువీకరించారు. తమ దేశానికి ముప్పు తలెత్తకుండా ముందుజాగ్రత్తగానే చర్యలకు దిగినట్లు కూడా స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్ లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఇదంతా చూస్తుంటే, ప్రపంచంలో మరో యుద్ధం మొదలైందన్న మాట..! ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- హమాస్, పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ (శుక్రవారం మొదలైంది) జరుగుతున్న సమయంలో.. ఇరాన్ పై ఇజ్రాయెల్-అమెరికా దాడికి దిగడం ఇంకెంత సంక్షోభానికి కారణం అవుతుందో?. తమతో అణు ఒప్పందంపై పది రోజుల్లోగా చర్చలకు రాకుంటే, ఇరాన్ పై చర్యలు తప్పవని ఈ నెల 19న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆ గడువు ముగియడంతోనే శనివారం దాడులకు దిగినట్లు తెలుస్తోంది. ఇక ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయెల్ తమ పౌరులకు హై అలర్ట్ జారీచేసింది. ఇరాన్ ప్రతిదాడుల ప్రమాదం పొంచి ఉండడంతో దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. పౌరులంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించింది. అంతేగాక, ఇజ్రాయెల్ తమ గగన తలాన్ని మూసివేసింది. పౌర విమానాల రాకపోకలను నిలిపివేసింది. ఇజ్రాయెల్ -అమెరికా దాడుల రీత్యా.. ఇరాన్ అత్యున్నత నేత (సుప్రీం లీడర్) ఆయతుల్లా ఖమేనీ పరిస్థితి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. కొన్ని రోజుల కిందటన ఆయన చనిపోయినట్లుగా కథనాలు వచ్చాయి. కానీ, అవేమీ నిర్ధారణ కాలేదు. ఇప్పుడు నేరుగా యుద్ధ వాతావరణమే ఉండడంతో ఖమేనీ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లి ఉండొచ్చు. ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతాలకు పంపించారని తెలుస్తోంది.అటు ఆందోళనలు.. ఇటు యుద్ధం.. ఇరాన్ లో డిసెంబరులో ప్రజా ఉద్యమం పెద్ద ఎత్తున చెలరేగిన సంగతి తెలిసిందే. పౌరులు వీధుల్లోకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు దిగారు. 7 వేల మందిపైగా చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఇంకా ఈ సంఖ్య ఎక్కువే ఉంటుందని కూడా భావించారు. ఇప్పుడు ఇజ్రాయెల్-అమెరికా దాడులతో ఇరాన్ పరిస్థితి మరింత తీవ్రంగా మారనుంది. పూర్తి యుద్ధమా? ఇజ్రాయెల్-అమెరికాలు పూర్తిస్థాయిలో ఇరాన్ పై యుద్ధానికి దిగుతాయా? అన్నది చూడాలి. లేదా అణుకేంద్రాలు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని వదిలేస్తాయా? అనేది తేలాలి. ఏది ఏమైనా.. రంజాన్ పవిత్ర మాసంలో ఈ విధంగా ఇరాన్ పై ఇజ్రాయెల్-అమెరికా దాడి చేస్తాయని ఎవరూ ఊహించలేదు. ముస్లిం ప్రపంచంలో పాకిస్థాన్ తర్వాత రెండో అణు శక్తి దేశంగా ఆవిర్భవించేందుకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. దీనిని అమెరికా, ఇజ్రాయెల్ గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. అదే ఇప్పుడు దాడులకు కారణమైంది. పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తే మాత్రం ప్రపంచం పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లే.

## ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి. సాయి ప్రసాద్

మర్యాదపూర్వకంగా కలిసిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి. సాయి ప్రసాద్ ని శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన చీఫ్ సెక్రటరీవారికి శ్రీ కనక దుర్గమ్మ ఆశీస్సులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయి ప్రసాద్ కి విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (కనకదుర్గమ్మ ఆలయం) తరపున అర్చకులు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు.శనివారం ఉదయం ఏపీ సచివాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.కె. శీనా నాయక్ నేతృత్వంలోని అర్చక బృందం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ మరియు ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చక బృందం నూతన సీఎస్‌కు వేద మంత్రోచ్చారణలతో ఆశీస్సులు అందజేశారు. ఆలయ ఈఓ వి.కె. శీనా నాయక్ శ్రీ కనకదుర్గ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి, శ్రీ అమ్మవారి కృపాకటాక్షాలుతో రాష్ట్ర అభివృద్ధిలో సాయి ప్రసాద్ వారి సేవలు విజయవంతం కావాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తేదీన పంపిణీ చేసే పింఛన్ ను, మార్చ్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నామని పింఛన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం పటమటలోని పండరీపురం, డొంక రోడ్, హై స్కూల్ రోడ్, మహాత్మా గాంధీ రోడ్ ప్రాంతాలన్ని పర్యటించి క్షేత్రస్థాయిలో పింఛన్ల పంపిణీ పరిశీలించారు.ఆ ప్రాంతంలో గల ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా? ఎంత పెన్షన్ వస్తుంది? ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మాట్లాడితెలుసుకున్నారు. ప్రతి నెల సమయానికి పెన్షన్ సిబ్బంది అందిస్తున్నారని ఎటువంటి సమస్యలు లేదని వారు తెలుపగా సంతృప్తి చెందారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అక్కడున్న పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా తానే ఎఫ్ ఆర్ ఎస్ తీసి పింఛన్ డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల వరుకు, సర్కిల్ వన్ పరిధిలో 19,991 పెన్షన్ లకు గాను 18,300, సర్కిల్ 2 పరిధిలో 25,436 పెన్షన్ లకు గాను 23,219, సర్కిల్ 3 పరిధిలో 20,076 పెన్షన్ లకు గాను 18,187, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 65,503 పెన్షన్ లకు 59,706 పెన్షన్ల పంపిణీ చేశారని, అంటే దాదాపు 91% పెన్షన్ పంపిణీ చేశారని తెలిపారు.తదుపరి షేక్ మీరా సాహెబ్ వీధి పటమట లో ఉన్న డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, ఏమైనా సమస్యలు తలెత్తినచో వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమీ, చీఫ్ సిటీ ప్లానర్ కె సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి సత్యకుమారి, పి.ఓ (యూ సి డి) యం. విజయ లక్ష్మి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, సిడిఓ ఉమామహేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో మహిళా సెక్యూరిటీ గార్డ్ నిజాయితీ

నగదు పురస్కారం, పట్టుచీరతో సత్కరించిన ఆలయ ఈవో శీనానాయక్.



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఒక భద్రతా సిబ్బంది ప్రదర్శించిన అద్భుతమైన నిజాయితీ ఆలయ గౌరవాన్ని ఇనుమడింపజేసింది. పోగొట్టుకున్న భక్తుల బంగారు ఆభరణాన్ని తిరిగి అప్పగించిన మహిళా సెక్యూరిటీ గార్డ్ పుట్టా సంతోషిని ఆలయ కార్యనిర్వహణాధికారి వికె శీనా నాయక్ ఈరోజు ప్రత్యేకంగా అభినందించారు.ఈ నెల 26వ తేదీ ఉదయం విజయవాడ గుణదలకు చెందిన శ్రీ సత్య శ్రీనివాస్ (శ్రీధర్) దంపతులు అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి వచ్చారు. తాము కొత్తగా చేయించుకున్న బంగారు బ్రాస్లెట్‌ను అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజించుకోవాలనే ఉద్దేశంతో వెంట తెచ్చుకున్నారు. అయితే, దర్శనం అనంతరం క్యూ లైన్లలో తిరిగి వెళ్తుండగా, ఆ ఆభరణం జారి కింద పడిపోయింది. సర్వ దర్శనం క్యూ లైన్ వద్ద విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డ్ పుట్టా సంతోషికి ఆ బంగారు ఆభరణం దొరకగా, ఆమె తక్షణమే స్పందించి పోలీస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది సమక్షంలో దేవస్థాన అధికారులకు దానిని అప్పగించారు. వెంటనే ఆలయ అధికారులు మైక్ ద్వారా ప్రచారం చేయడంతో, ఆభరణం పోగొట్టుకున్న భక్తులు వచ్చి తగు ఆధారాలు చూపి తమ వస్తువును భద్రంగా తిరిగి పొందారు. కంచి పర్యటన నుండి నేడు ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఈవో శీనా నాయక్ సంతోషిని పిలిపించి ఆమె నిజాయితీని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సిబ్బంది ఇలాంటి నిబద్ధతతో పని చేయడం వల్ల దేవస్థానానికి మంచి పేరు వస్తుంది. భక్తులు తాము పోగొట్టుకున్న వస్తువులను తిరిగి పొంది సంతోషంగా వెళ్లడం ముదావహం. ఆరోజు నేను కంచి పర్యటనలో ఉన్నప్పటికీ, ఈ విషయం తెలిసి చాలా సంతోషించాను. అందుకే తిరిగి రాగానే ఆమెను సత్కరించాలని నిర్ణయించుకున్నాను."సంతోషి నిజాయితీకి గుర్తింపుగా దేవస్థానం ఈవో తన వ్యక్తిగత సొంత నగదును పురస్కారంగా అందజేశారు. అలాగే దేవస్థానం తరపున అమ్మవారి పట్టుచీరతో ఆమెను ఘనంగా సత్కరించారు.

# ఆయేషా మీరా అస్థికలు కాదు న్యాయాన్ని సమాధి చేశారు

ఆంధ్రప్రదేశ్ అహలే సున్నత్ జమాత్ రాష్ట్ర కన్వీనర్ అల్తాఫ్ బాబా



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆయేషా మీరా హత్య కేసు న్యాయ వ్యవస్థకు మాయని మచ్చేలాగా మిగిలిపోయిందని, నిన్న ఆయేషా మీరా అస్థికలను కాదు న్యాయాన్ని సమాధి చేశారని తెలిపారు రాష్ట్ర అహలె సున్నతుల్ జమాత్ రాష్ట్ర కన్వీనర్ అల్తాఫ్ రజా.ఆయేషా మీరా హత్య కేసులో 18 సంవత్సరాల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం నిందితులు తప్పించుకోవడం తీవ్ర అవమానమని అల్తాఫ్ రజా తీవ్రంగా ఖండించారు.ఈ తీర్పు ఆయేషా మీరా అస్తికలను ఖననం చేసినట్టే కాకుండా, న్యాయాన్నే ఖననం చేసినట్టుగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కేసు ద్వారా సమాజానికి, ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. మానభంగాలు, అత్యాచారాలకు పాల్పడే వారు ఎలాగైనా తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీ ఆడపిల్లకు న్యాయం జరగదన్న భావనను అందరిలో ఉందని అన్నారు.ఇంతటి ఆధునిక సాంకేతికత, ఇన్ని చట్టాలు, వ్యవస్థలు ఉన్నప్పటికీ ఒక బి.ఫార్మసీ చదువుకున్న ఆడపిల్లకు న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడటం అత్యంత దౌర్భాగ్యకరమని అల్తాఫ్ రజా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును తిరిగి సమీక్షించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ తక్షణమే చర్యలు తీసుకోవాలని, దోషులను శిక్షించేందుకు అన్ని మార్గాలు అన్వేషించాలని ఆంధ్రప్రదేశ్ అహ్లే సున్నత్ జమాత్ కోరారు. మహిళల భద్రత, న్యాయం కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని అల్తాఫ్ రజా స్పష్టం చేశారు.

# స్వచ్ఛ నగరం మనందరి బాధ్యత

- తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, విద్యార్థుల్లో పౌర బాధ్యతను పెంపొందించండి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛ నగరం మనందరి బాధ్యతని, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, విద్యార్థుల్లో పౌర బాధ్యతను పెంపొందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. విజయవాడ నగరంలో ఇటీవల నిర్వహిస్తున్న వివిధ పరీక్షల అనంతరం, కొంతమంది విద్యార్థులు పరీక్షా పత్రాలను, చింపిన కాగితాల ముక్కలను రహదారులపై పారవేయడం గమనించారని, ఈ చర్యల వల్ల నగరంలో పరిశుభ్రతకు తీవ్ర భంగం కలుగుతోందని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.రహదారులపై చెత్తగా పేరుకుపోయే ఈ కాగితపు ముక్కలు, పారిశుద్ధ్య కార్మికులకు అదనపు భారం కలిగించడమే కాకుండా, నగరం అపరిశుభ్రంగా కనిపిస్తోందని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఇది మరింత కష్టతర పరిస్థితిని సృష్టిస్తోందని అన్నారు.అందువల్ల, విద్యార్థుల తల్లిదండ్రులు, పరీక్షలు నిర్వహిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు, అలాగే విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విద్య సంస్థలు, విద్యార్థులకు స్పష్టమైన సూచనలు జారీ చేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. పరీక్షా పత్రాలు లేదా ఇతర కాగితాలను రహదారులపై పారవేయకుండా, నిర్దిష్ట చెత్త బుట్టల్లో వేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించాలి.మన నగర పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం, సురక్షిత వాతావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని, దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల్లో పౌర బాధ్యత పెంపొందించడం అత్యంత అవసరమని, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగర వాతావరణం కోసం అందరూ సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## వేములపల్లి మాధురి కి ఘన నివాళులర్పించిన పీసీ చైర్మన్, ఏఎంసీ చైర్మన్



**కోడూరు,ఫిబ్రవరి 28(వార్తా ప్రభ) :**కోడూరు మండల టీడీపీ కన్వీనర్, మాజీ తెలుగు యువత అధ్యక్షులు వేములపల్లి రాజేష్ మాతృమూర్తి మాధురి(68) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. శనివారం బాపట్ల టీడీపీ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళి, దివి మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాధురి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉల్లిపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు బొలిశెట్టి విఠల్ రావు,టీడీపీ నాయకులు బండే రాఘవ,సాయి, మద్దూరి కాంతారావు, పిల్లి మల్లికార్జునరావు, వేములపల్లి శ్రీకృష్ణ,పాలడుగు ఆనందరావు,గోగినేని సోమశేఖర రావు, స్థానిక పార్టీ, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శనివారం ఉదయం విశ్వ వాణి స్కూల్, పటమట మరియు అనురాధ హాస్పిటల్, ఎలక్ట్రికల్ హై టెన్షన్ లైన్, భారతి నగర్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన ప్రదర్శనలు సృజనాత్మకతను పెంపొందిస్తాయి



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 28:- (వార్తా ప్రభ ప్రతినిధి)**పాఠశాల స్థాయిలో నిర్వహించే విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయని ఎస్ కె పి వి వి హిందూ హైస్కూల్స్ విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య చెప్పారు. కొత్తపేటలోని హిందూ హైస్కూల్లో సైన్స్ డే సందర్భంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన సైన్స్ ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రదర్శనలో సుమారు 150 ఎగ్జిబిట్స్ ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపిశెట్టి మల్లయ్య ఆసక్తిగా ఎగ్జిబిషన్ తిలకించి సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. మట్టిలో మాణిక్యాల లాంటి మధ్య తరగతి విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అభ్యున్నతికి, సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పాఠశాల కార్యదర్శి కేఎల్వి మోహనరావు మాట్లాడుతూ విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసిన సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె పి వి వి హిందూ హైస్కూల్స్ కమిటీ కోశాధికారి డాక్టర్ గోళ్ల బాబా విజయ్ కుమార్, కేబియన్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శిలు ఉసిరిక ఉమామహేశ్వర రావు, డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాస్, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ వంగల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో టీ ఎస్ మంత్రి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ఉదయం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం మంత్రి ఆలయానికి చేరుకున్నారు.ప్రోటోకాల్ దర్శనం: ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి. రెడ్డి, సూపరింటెండెంట్ జగదీష్ కలిసి మంత్రికి ప్రోటోకాల్ ప్రకారం దైవ దర్శన ఏర్పాట్లు చేశారు.ఆశీర్వాదం: అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం పలకగా, ఆలయ అధికారులు ప్రసాదం మరియు శేషవస్త్రాన్ని అందజేశారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**కోడూరు,ఫిబ్రవరి28 (వార్తా ప్రభ) :** కోడూరు మండల టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ భూపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టైలరింగ్ కుట్టు మిషన్ సృష్టికర్త ఇలియాస్ హోవే కు నివాళు లర్పించి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పడవల కృష్ణ, సభ్యులు గోలి రామచంద్రరావు, ఏష్ట శ్రీనివాసరావు, గండు రామారావు, పెద్ద పుల్లయ్య, ఆముదాలపల్లి నాగమల్లేశ్వరరావు, సురేష్, పడమట రాజ్యలక్ష్మి, గోపిరాణి, స్వాతి ప్రసన్న, సునీత తదితరులు పాల్గొన్నారు

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి

**ఐ.ఐ ఐ. టి ప్రొఫెసర్ విజయ్ కుమార్ మిశ్రా**

**నూజివీడు, ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక త్రివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్ విజయ్ కుమార్ మిశ్రా ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు.

**ఆకట్టుకున్న హైడ్రో ఫార్మింగ్, స్మార్ట్ సిటీ నమూనాలు** భవిష్యత్తులో పెరగబోయే మట్టి కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, మట్టితో ప్రమేయం లేకుండా కేవలం నీటితోనే పంటలు పండించే 'హైడ్రో ఫార్మింగ్' విధానాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే, భవిష్యత్తు



అవసరాలకు అనుగుణంగా రూపొందించిన 'అమరావతి స్మార్ట్ సిటీ' ఎగ్జిబిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనం** విద్యుత్ ఉత్పత్తి: పార్కుల్లో పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ద్వారా విద్యుత్‌ను ఎలా తయారు చేయవచ్చో విద్యార్థులు చేసి చూపారు. కల్తీ గుర్తింపు: నిత్యం మనం వాడే పాలల్లో జరిగే కల్తీని సులభంగా ఎలా గుర్తించవచ్చో ప్రయోగాత్మకంగా వివరించిన తీరు ప్రశంసలందుకుంది. ముఖ్యఅతిథి ప్రొఫెసర్ మిశ్రా పాఠశాలలోని సైన్స్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ ఉన్న వర్కింగ్ మోడల్స్‌ను పరిశీలించారు. విద్యార్థుల ఆలోచనా దృక్పథాన్ని, వారి సృజనాత్మకతను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అండగా నిలిచిన ఉపాధ్యాయ బృందం. ఈ ప్రదర్శన విజయవంతం కావడంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు భానుమతి, లీలావతి, రాజారావు, సుజాత, ప్రియదర్శిని, అనిల్, సత్యనారాయణ, రమ్యకృష్ణ మరియు అనూష విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం వహించి సహకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రియ దర్శని స్కూల్లో సైన్స్ డే వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సైన్స్ దినోత్సవ సందర్భంగా వన్ టౌన్ ప్రియదర్శిని స్కూల్లో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ప్రారంభించారు. న్యాయనిర్ణేతగా కూరపాటి స్కూల్ ప్రిన్సిపల్ పండిట్ జి యుగంధరాచార్య వ్యవహరించారు. ఒబా డివిజన్ అధ్యక్షులు లయన్ బాబురావు , ఓబా డివిజన్ ట్రెజరర్ కేబీ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఖాదర్ భాషా , షిరిడి సాయిబాబా స్కూల్ ప్రిన్సిపల్ శ్యామల . ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 40 సంవత్సరాల నుంచి వాణి మేడం ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రతి సంవత్సరము కూడా సైన్స్ దినోత్సవాన్ని అత్యంత వైభవంగ నిర్వహిస్తున్నామనిపిల్లలు తమ ఆలోచన విధానాన్ని బట్టి చక్కని రాకెట్ ప్రయోగం కిడ్నీ పనితీరు విధానం వేస్ట్ మెటీరియల్ తో వస్తువులు తయారు చేయడం విండ్ మిల్ తదితరాంశాలు ఈ సైన్సు ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ విద్యావతి చెప్పారు. ఈ కార్యక్రమానికి శేఖర్ కూడా ఎంతో సహకరించడం జరిగింది.

## "సైన్స్ ఎక్స్పో" వినూత్న ప్రదర్శనలతో ముస్తాబైన నారాయణ పాఠశాల.



**గన్నవరం, ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నారాయణ పాఠశాలలో శనివారం నేటి ఆధునిక కాలంలో విద్యార్థిగా పుస్తక విజ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా వారిలో ఉన్న సృజనాత్మకత అంశాలను వెలికి తీయడం కోసం, ప్రయోగాత్మక విద్యపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సైన్స్ ఎక్స్పోను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ భాషా వివరించారు. ఈ ప్రదర్శనలో ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సుమారు 150 ప్రాజెక్టులు పైగా ప్రదర్శించారు. ముఖ్యమైన ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగును అరికట్టే పద్ధతులు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రత్యామ్నాయాలు సోలార్ ప్యానల్స్ విండ్ మిల్స్ మరియు ట్రాఫిక్ నియంత్రణ కోసం సెన్సార్లు వినియోగం అంతరిక్ష జ్ఞానం చంద్రయాన్ ప్రాజెక్ట్ పై ప్రత్యేక ప్రదర్శన



ఆలోచింప చేసే లైవ్ డెమోలు ప్రత్యక్షంగా అవి పని చేసే విధానాలు, అగ్నిపర్వతాలు ఏ విధంగా పేలతాయి, హైడ్రాలిక్ లిఫ్ట్, డీజే సిస్టం, వెల్డింగ్ ఫ్లేమ్ సెన్సార్ సిస్టం మొదలైనవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాక భవిష్యత్తులో శాస్త్రవేత్తలను తయారు చేసేటందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగ పడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ గారు తెలియజేస్తూ విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ఏ. జి. ఎం. సత్తిరెడ్డి, విద్యార్థులను అభినందించారు .అకాడమిక్ డీన్ నవీనా , ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చేజర్ల ఎస్సీ కాలనీలో పెన్షన్లు పంపిణీ



**చేజర్ల ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** చేజర్ల మండల కేంద్రమైన చేజర్ల గ్రామ పంచాయతీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చేజర్ల పంచాయతీ 8,9, వార్డులు ఎస్.సి. కాలనీ నందు టిడిపి పార్టీ దళిత నాయకులు సోమవరపు హజరత్తయ్య ఈ పింఛను నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో వి.ఆర్.ఓ. ఖలీల్ మరియు దళిత నాయకులు రవికుమార్ శ్రీనివాసులు బుడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం పేద కుటుంబానికి ఆర్థిక భరోసా

**నియోజకవర్గంలో 41,954 మందికి రూ.18.07 కోట్ల పింఛన్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 41,954 మందికి రూ. 18.07 కోట్ల పింఛన్ల సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, కూటమి నేతలు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. రెడ్డిగూడెం మండలంలో 7,125 మందికి రూ. 3,03,84,000లు, మైలవరం మండలంలోని 9471 మందికి రూ. 4,07,96,000లు,విజయవాడ రూరల్ మండలంలోని 6,957 మందికి రూ. 3,02,93,500లు, జి.కొండూరు మండలంలోని 8,472 మందికి రూ. 3,61,65,000లు, ఇబ్రహీంపట్నం మండలంలోని



4,719 మందికి రూ. 2,02,16,500లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,210 మందికి రూ. 2,28,52,000లు మంజూరయ్యాయి. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 51 మందికి స్పౌజ్ కేటగిరి కింద మార్చి నెలకు నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా స్థాయి పార్లమెంటు



**మైలవరం ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి):**వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026 కార్యక్రమాన్ని మార్చి 4 వ తేదీన లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. శివ హరి ప్రసాద్ ,ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము పాల్గొన్నారు. ఈ యూత్ పార్లమెంట్-2026 లో 18 నుంచి 25 సంవత్సరా లు వయస్సు కలిగిన యువత పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తప్పనిసరిగా ముందుగా తమ పేర్లను మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. మార్చి 3 వ తేదీన లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మైలవరంలో జరిగే కార్యక్రమంలో రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమాక్రసీ" అంశంపై మూడు నిమిషాలు ప్రసంగించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ప్రతిభ కనబరిచిన 5 మంది యువతను రాష్ట్ర స్థాయికి పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వారు మాత్రమే జిల్లా పార్లమెంటు కు నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ కోసం 9966357021, 8328461854 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## శాస్త్రీయ దృక్పథంతోనే ఉజ్వల భవిష్యత్తు

**గాడ్స్ హైస్కూల్ హెచ్.ఎమ్ సుధారాణి.**






**నూజివీడు, ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారానే మూఢనమ్మకాలను పారద్రోలవచ్చని నూజివీడు గాడ్స్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్.ఎల్.వి. సుధారాణి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించిన 'జాతీయ సైన్స్ దినోత్సవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ, సైన్స్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంచుకోవాలని, నిత్యజీవితంలో సైన్స్ పాత్రను గుర్తించాలని సూచించారు. రామన్ ఎఫెక్ట్ స్ఫూర్తితో ముందుకు:సీనియర్ ఉపాధ్యాయులు టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, 1928 ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ గారు 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ భారతీయ శాస్త్రవేత్తల కీర్తిని విశ్వవ్యాప్తం చేసిందని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పాఠశాల సబ్ సెక్రటరీ పేర్కొన్నారు.

**ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్:**సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్ మరియు సైన్స్ రంగోలి అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ వారి ప్రతిభకు అద్దం పట్టాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. ఉమామహేశ్వరి, పావని, పద్మలత, పద్మజారాణి, హైమావతి, రామారావు తదితరులు పాల్గొని సైన్స్ యొక్క విశిష్టతను గురించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెల్లవారుజామునే పెన్షన్ల పంపిణి...



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 28( వార్త ప్రభ )** ఫిబ్రవరి నెలాఖరు రాగానే ఒకటో తేదీన ఇవ్వాల్సిన సామాజిక భద్రతా పెన్షన్లు ముందుగానే పంపిణీ చేసే కార్యక్రమాన్ని పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది శేషగిరి రావు, తూర్పు బజారు నందు 1 వ అంగన్వాడీ టీచర్ దామా ల వాణి, కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, స్థానిక శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య ఆదేశాల తో శనివారం ఉదయం 5 గంటల నుంచే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంబించారు,లబ్ధిదారులు ఇబ్బందులు లేకుండా సకాలంలో నగదు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు టీడీపీ అధ్యక్షులు చింతల సీతారామయ్య తెలిపారు,పెన్షన్ అందుకున్న స్థానిక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ న్నారు,తెల్లవారుజామునే పెన్షన్ అందడంతో తమ అవసరాలకు ఉపశమనం కలిగిందని వారు తెలిపారని అన్నారు,గ్రామంలో శాంతియుత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వర రావు, బూత్ కన్వీనర్ మహమ్మద్ అజాద్ డాక్టర్ తుపాకుల రామారావు తదితరులు పాల్గొన్నారు,

## గొల్లపల్లిలో ఎన్టీఆర్ పింఛను నగదు పంపిణీ

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న... ఉడత హజరత్తయ్య**



**చేజర్ల ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సూచనల అనుసరించి ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సలహాలు మేరకు శనివారం నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ నిర్వహించారు. ఇందులో భాగంగా 24 ఎల్ సోమశిల దక్షిణ కాలువ అధ్యక్షుడు మరియు గొల్లపల్లి గ్రామ సీనియర్ టిడిపి నాయకులు ఉడత హజరత్తయ్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొని లబ్ధిదారులందరికీ పింఛను నగదు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ అభివృద్ధి సంక్షేమంలో ముందుండి మంచి పరిపాలన అందిస్తుందని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలు సంతోషంతో ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు సచివాలయ సిబ్బంది మరియ పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేతనకొండ గ్రామంలో ముస్లిం సోదరులకు హిందువుల ఇఫ్తార్ విందు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు గ్రామ పెద్దలు పత్రి బాబురావు అల్లుడు శీను ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం మస్జిద్ వద్ద ఈ విందును ఏర్పాటు. ముందుగా మస్జిద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి సోదర భావంతో మెలగటమే మన సంస్కృతి యొక్క ప్రత్యేకత అని, గత కొన్నేళ్లుగా గ్రామంలోని ముస్లిం సోదరులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, వారితో భాగస్వామ్యం అయ్యే విధంగా ఇఫ్తార్ ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ రహమతుల్లా,కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు మీరా,ముర్తి, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం జెడ్ పి హెచ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు



**రెడ్డిగూడెం ఫిబ్రవరి 28(వార్తాప్రభ ప్రతినిది ):** సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో విజ్ఞాన వారోత్సవాలు జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ విజ్ఞాన దినోత్సవానికి మండల విద్యాశాఖ అధికారి పజ్జూరి రమేష్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 28-2-2026 నుండి 6-3-2026 ఆరు రోజులు జరిగే జాతీయ విజ్ఞాన దినోత్సవశీలో సైన్స్ పై వివిధ రకాల క్విజ్ పోటీలు మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ సైంటిస్టుల వేషధారణ మొదలైన కార్యక్రమాలు సైన్స టిచర్స్ పిల్లల ద్వారా నిర్వహించాలని ఈ క్రమంలో మండల స్థాయి మరియు జిల్లాస్థాయి విజేతలుగా నిలవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఐ ధర్మశీల పాల్గొన్నారు.

## లుంబిని లో ఘనంగా నేషనల్ సైన్స్ డే -సైన్స్ ఫేర్ వేడుకలు

**ముఖ్య అతిథులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లుంబిని విద్యాలయం**



**చేజర్ల ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలం లోని ఓ ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అయిన లుంబిని విద్యాలయం నందు శనివారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులతో కలిసి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు 144 సైన్స్ ప్రాజెక్ట్స్ లను తయారుచేయుట జరిగింది. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైన్స్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా చేజర్ల మండల తహశీల్దారు ఆర్ మస్తానయ్య చేజెర్ల స్టేషన్ హౌస్ అధికారి జె. తిరుమల రావు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అమర్ మరియు మండల విద్యాశాఖ అధికారులు జి. ఇందిర డీసీ మస్తానయ్య పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన పలు సైన్స్ ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి ఒక్కరిని అభినందించడం జరిగినది. విద్యార్థులను పలు సైన్స్ ప్రాజెక్ట్స్ కి సంబంధించి అనేక రకాల ప్రశ్నలు అడిగి విద్యార్థులను అభినందించారు. లుంబిని యాజమాన్యం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# భక్తిశ్రద్ధల మధ్య అన్నదానం - అన్నమయ్య స్వరార్చన



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ):**అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా.శోభారాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం--అన్నమ స్వరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఈ శనివారం మధ్యాహ్నం 150 మందికి పైగా భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు.సాయంత్రం పారాయణం అనంతరం "శరత్ సంగీత్" బృందం అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా ఆలపించి భక్తులను ఆకట్టుకుంది.మృదంగంపై తారక్,వయోలిన్‌పై విష్ణు వాయిద్య సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా. శోభారాజు ఒక సంకీర్తనకు భావార్థ వివరణ ఇచ్చి కళాకారులను అభినందించారు.చివరగా స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామికి మంగళహారతి సమర్పించి ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

# కంచల గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన వీరాస్వామిన్



**నందిగామ ఫిబ్రవరి 28 (వార్తా ప్రభ):** స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఒకరోజు ముందుగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. శనివారం మండల పరిధిలోని కంచల, కొత్త కంచల గ్రామంలో ఉదయం 6 గంటలకే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందే చేయడంతో లబ్ధిదారుల ముఖాలలో పండగ వాతావరణం కనిపిస్తున్నదని,మరియు వారి కళ్ళల్లో ఆనందం,సంతోషం కనిపిస్తున్న దృశ్యాలు ఎన్నో వున్నాయిఅనీ, పెన్షన్ పంచడం సంతోషదాయకమని వీరాస్వామిన్ తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు, వికలాంగులు, వృద్ధులు వితంతువులు గీత కార్మికులు, చర్మ కార్మికుల ఆనందాని వెల్లపుచ్చుతున్నారని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామరెడ్డి శ్రీనివాసరావ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మందడపువెంకటరావు, జనసేన పార్టీ నాయకులు మరియు తెలుగుదేశం నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుండి కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభం

**: మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు**



**నూజివీడు, ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు పట్టణ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అత్యున్నత స్థాయి కేంద్ర ప్రభుత్వ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం నెరవేరిందని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుండి నూజివీడు లో కేంద్రీయ విద్యాలయం తరగతులు అధికారికంగా ప్రారంభం కానున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

**వైసీపీ ప్రభుత్వ కృషి - భవనాల నిర్మాణం:** గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం మంజూరయ్యేలా తాము ఎంతో కృషి చేశామని ప్రతాప్ అప్పారావు గుర్తు చేశారు. కేవలం అనుమతులు తీసుకురావడమే కాకుండా, విద్యార్థులకు తక్షణమే తరగతులు నిర్వహించేందుకు వీలుగా అవసరమైన భవనాలను కూడా యుద్ధప్రాతిపదికన నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఈ కేంద్రీయ విద్యాలయం ప్రాజెక్ట్ నిరాదరణకు గురైందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రక్రియలో జాప్యం జరిగినప్పటికీ, తాను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పట్టువదలకుండా ప్రయత్నించానన్నారు. ఈ విద్యాలయ సాధన కోసం స్వయంగా పలుమార్లు హైదరాబాద్, ఢిల్లీలోని ఉన్నతాధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగినట్లు పేర్కొన్నారు. ఎట్టకేలకు తన నిరంతర ప్రయత్నాల ఫలితంగా విద్యాలయం ప్రారంభానికి మార్గం సుగమమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**న్యాణ్యమైన విద్య ముంగిట్లోకి:**కేంద్ర ప్రభుత్వ పాఠశాల ప్రారంభం కానుండటంతో నూజివీడులో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని, ఇది ఈ ప్రాంత విద్యా వికాసానికి ఎంతో దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ వార్త పట్ల పట్టణ ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విజ్ఞాన ప్రదర్శనలు.... విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వేదికలు

- విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో.... నూతన ఆవిష్కరణలు చేపట్టాలి.
- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్
- సైన్సే సర్వ మానవాళికి మూలం: సైన్స్ టీచర్ చంద్రకళ
- గీతాంజలి హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్.





**జవహర్ నగర్ ఫిబ్రవరి 28: (వార్తా ప్రభ)** విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వేదికలని, విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ప్రభుత్వ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు చంద్రకళ అన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ గీతాంజలి హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు చంద్రకళ, జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై జ్యోతి వెలిగించి రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ భవిష్యత్తులో శాస్త్ర రంగంలో మరిన్ని ఆవిష్కరణలు చేసి దేశానికి గౌరవం తీసుకురావాలని తెలిపారు. సమకాలీన సమస్యలకు పరిష్కాలను సూచించే విధంగా విద్యార్థుల ఆలోచనలు రూపుదిద్దుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థుల కృషి అంకితభావం ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ప్రత్యేకత గా నిలుస్తుంది అన్నారు. ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు . విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలుగు తీయడం సృజనాత్మకతను పెంపొందించడం శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అభివృద్ధి చేయడం వైజ్ఞానిక ప్రదర్శన ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో లీడ్ తెలంగాణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మి నేతృత్వంలో ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ ప్రదర్శనలో సుమారుగా 115 నుండి 120 మోడల్ ప్రదర్శించబడగా వాటికి సందర్శకుల నుండి విశేష స్పందన లభించింది. ప్రతిస్టాల్ వద్ద విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రాజెక్టులను వివరిస్తూ ఆకట్టుకున్నారు. చిన్నారుల నుంచి ఉన్నత తరగతి విద్యార్థుల వరకు అందరిలోనూ ఉత్సాహం ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కర్నే సురేందర్, ఉపాధ్యాయులు మురళి, ప్రవీణ్, అజిత్, శారద, కుమారి, జ్యోతి , వి. జ్యోతి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, పర్యవేక్షకురాలు నాగలక్ష్మి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మార్చి 4 న పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహించుకోవాలి

**చెరుకుపల్లి మండలం ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల కేంద్ర సమావేశం మండల కన్వీనర్ వేల్పురి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పౌర్ణమిని పురస్కరించుకొని ప్రతి నెల జరుగు దేవాలయాల్లో సామూహిక హారతులు గ్రహణం ఉన్నందువల్ల మార్చి మూడవ తేదీ జరగవలసిన కార్యక్రమాలు 4వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అన్ని దేవాలయాల్లో ఎస్టీ, ఎస్సీ మత్స్యకార వాడల్లో ఎస్ఎస్ఎఫ్ ద్వారా నిర్మాణమైన దేవాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం



హేమశంకరరావు బండారు శ్రీనివాసరావు క్రాప రవికుమార్ కొసరాజు రమేష్ చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎ ఈ సుందర రామయ్య పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 28( వార్త ప్రభ )** వీర్లుపాడు మండలం, పెద్దాపురం గ్రామానికి చెందిన ఆదిరాజు సుందర రామయ్య పంచాయతీ రాజ్ శాఖలో సుమారు 39 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో నిబద్ధతతో సేవలందించి శనివారం పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామంలోని పాత సినిమా హాల్ సెంటర్‌లో ఉన్న ఆర్కే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేశ్రీ రామ్ రాజ గోపాల్ తాతయ్య సుందర రామయ్య దంపతులను దుశ్యాలువాతో సత్కరించి, ఆయన శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, ప్రజాసేవలలో ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 6,12, అంగన్వాడీ కేంద్రం లో పరిశుభ్రత పై అవగాహన



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 28( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్ట్ పెనుగంచిప్రోలు మండలంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో శనివారం ఎక్స్టెన్షన్ బ్లాక్ లో భాగంగా సిడిపిఓ జి.సత్యవతి ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రం 6,12 నందు సురక్షితమైన నీరు ప్రదర్శన హ్యాండ్ వాష్ పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ పోషకాహార కొలత సామర్థ్య ప్రదర్శన నా గురించి తల్లులకు వివరించడం జరిగింది.ఇందులోని భాగంగా చివరిలో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ రజనీ అంగన్వాడి కార్యకర్తలు యం.సువర్చల, జి.రాజ్యలక్ష్మి, బి.నాగమణి, హెల్పర్లు పి.కుమారి,ఓ. తిరుపతమ్మ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు..

# సైన్స్ ప్రదర్శన ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుంది

**ఎంఈఓ రవీందర్, హెచ్ఎం బాబూరావు**



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 28 ( వార్త ప్రభ )** విద్యార్థులలో సృజనాత్మక సామర్థ్యాలు పెరగటానికి, అంతర్గత నైపుణ్యాలు వెలికితీయడానికి సైన్స్ ప్రదర్శనలు దోహదం చేస్తాయని పెనుగంచిప్రోలు మండల ఎంఈఓ డి. రవీందర్, స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబురావులు అన్నారు. శనివారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెనుగంచిప్రోలు బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ ప్రదర్శన, క్విజ్ నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, స్వర్ణలతల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం సైన్స్ ప్రదర్శనలు నిర్వహించగా, సాయంత్రం క్విజ్ నిర్వహించారు. సర్ సివి రామన్ జీవితంపై వ్యాసరచన , చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్, హెచ్ఎం బాబురావులు పిల్లలను అభినందిస్తూ వారు తయారుచేసిన ప్రాజెక్టుల గురించి అడిగి మరీ తెలుసుకున్నారు. సాయంత్రం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బాబూరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లూరి పద్మ, వేగినేటి వెంకటరమణ, సిహెచ్ ప్రమీల, స్వర్ణభారతి , స్వాతి శిల్ప, త్రివేణి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి

**వాణి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్**



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28(వార్తాప్రభ)**బాపులపాడు మండలం వీరవల్లి వాణీ విద్యానికేతన్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నోబుల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఌ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ ఉపాధ్యాయలు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ ను ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన వినూత్నమైన సైన్స్ నమూనాలను స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ సందర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు రామన్ ఎఫెక్ట్ కనుగొని ఉన్నత స్థాయి ఖ్యాతి పొందిన సర్ సీవీ రామన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

# 'అగస్త్య'లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**కాకినాడ, ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక శాంతినగర్లోని శ్రీ అగస్త్య పాఠశాల వశిష్ట క్యాంపస్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డి. శ్రీపల్లవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.సర్ సివి.రామన్ 1928లో కనుగొన్న రామన్ ఎఫెక్ట్ను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గాను 1930లో సర్ సివి.రామన్ నోబెల్ బహుమతి కూడా అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య పాఠశాల వశిష్ట క్యాంపస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఎక్సలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మెగా సైన్స్ ఫెయిర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సి. వి. రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో మెగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు ఎస్సై రవి, జే ఎన్ టి యు హెచ్ - జేఏసీ చైర్మన్ డా. రంజిత్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, అనంతరం విద్యార్థులు ప్రదర్శనలో పెట్టినటువంటి ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుంచి చిన్నచిన్న ప్రయోగాలు చేసి దేశ అభివృద్ధికి బాటలేయాలని కోరారు. విద్యార్థుల్లో సైన్స్ ఫెయిర్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిలో పరిశోధనాత్మకతను వెలికి తీస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. మన మండల కేంద్రంలో పట్టణ స్థాయి విద్యను అందిస్తూ, డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయటం చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. అనంతరం జే ఎన్ టి యు హెచ్ - జేఏసీ చైర్మన్ డా. రంజిత్ మంద మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగానికి సాధనం కాదని, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి, ఆలోచనా విధానాన్ని మలిచే ప్రక్రియ, సమాజాన్ని మార్పు దిశగా నడిపించే సాధనం అని పేర్కొన్నారు.శాస్త్ర విజ్ఞానం అనేది ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందిస్తుందని, సందేహించే మనసే ఆవిష్కరణలకు పునాది అవుతుందని వివరించారు.ప్రస్తుత తరంలో పోటీ ఎంత పెరిగిందో, ఆ పోటీలో నిలవాలంటే గుణాత్మక విద్య, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంత అవసరమో విద్యార్థులకు స్పష్టంగా చెప్పారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో ఏర్పాటుచేసిన విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. విద్యారంగంలో తనదైన ముద్ర వేసుకుంటున్న స్కూల్ ఛైర్మన్ హుస్సేన్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ లను అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎప్పుడైనా అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు హరిత ఫౌండేషన్ ద్వారా ఆర్ ఓ ప్లాంట్‌ను స్పాన్సర్ చేయిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, వెంకన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, బేతాళపాడు సర్పంచ్ మహేష్, నాయకులు వళ్ళోజి రమేష్, కిషన్, భవిష్య కళాశాల కరస్పాండెంట్ రాంరెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీరామ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లుపాడు లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

# ఎండిఎం నిర్వాహకురాలు రాజమ్మ కి ఘన సన్మానం

**చేజర్ల ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని బిల్లుపాడు







పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పాఠశాల ఎండిఎం నిర్వాహకురాలు గొర్ల రాజమ్మ కి ఘన సన్మాన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి.ఇందిరా మస్తానయ్య పాల్గొని మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన బిల్లుపాడు పాఠశాల విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టు చాలా బాగా చేశారని ప్రత్యేకంగా వర్కింగ్ మోడల్ తయారుచేసిన పిల్లలను అభినందించారు.అలాగే ఎండిఎం నిర్వహకురాలు గొర్ల రాజమ్మకు జిల్లా అవార్డు రావడం గర్వకారణమని అభినందించారు. సైన్స్ క్విజ్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి హమీద్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవిబాబు సుబ్బయ్య వెంకటేశ్వర రావు వెంకటరమణమ్మ లావణ్య జ్యోతి అలాగే గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు నరహరి శంకర్ అనిల్ సురేష్ ఎస్ఎంసీ చైర్మన్ రామకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టు మంజూరు చేయాలి

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు కేతనకొండ గ్రామస్థుల వినతి**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టుల మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు కేతనకొండ గ్రామస్థుల వినతి పత్రం సమర్పించారు. శనివారం నాడు పెంచలన పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. మూలపాడు జిల్లా జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ప్రథమ భాష ఉర్దూ లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టు లేకపోవడం వల్ల ఎంతోమంది బాలికలు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన స్కూల్ అసిస్టెంట్ (ఉర్దూ) పోస్టులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే స్పందన పై కేతనకొండ,ఇబ్రహీంపట్నం, మైలవరం ప్రాంత మైనార్టీ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లేపాక్షి రావు, గ్రామ టిడిపి వైస్ ప్రెసిడెంట్ షేక్ ఉమర్, సాగునీటి సంఘం అధ్యక్షులు సయ్యద్ ముక్తార్, మండల క్లస్టర్ కో-కన్వీనర్ ఖాజా పఠాన్, బూత్ కన్వీనర్ షేక్ నాగుల్ షరీఫ్, సయ్యద్ సుభాని, ఉర్దూ ఉపాధ్యాయులు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా పాల్గున్నారు .

# పేదల కుటుంబాల్లో ఆనందం కోసమే ఒక రోజు ముందుగా పెన్షన్లు పంపిణీ

- పేదలకు కొండంత అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు
- దేశంలో అత్యధిక పెన్షన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వమే
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** పేదల మోముల్లో చిరునవ్వులు చూడాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం పథకాల అమలు, అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకొంటుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురంలోని 2వ వార్డులో పలువురు లబ్ధిదారులకు అయన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి, క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం, మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారన్నారు. గడిచిన 20 నెలల్లో ఒక్కరోజు కూడా ఆలస్యం కాకుండా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే ఒక రోజు ముందుగానే ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా నిధులు, రైతులకు అన్నదాతా సుఖీభవ నిధులు, మహిళలకు దీపం 2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, ఇంకా అనేక సంక్షేమ, అభివృద్ధి పనులను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు కడియాల రాఘవన్, క్లస్టర్ ఇన్చార్జిలు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, వార్డ్ కౌన్సిలర్ సుధీర్, దొమ్మలపాటి విజయలక్ష్మి రాజశేఖర్, వీఆర్వో బాపూజీ, పలువురు మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛనుదారులు పాల్గొన్నారు.

# మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వం

## మినీ గురుకులంలో ఘనంగా విద్యార్థుల జన్మదిన వేడుకలు





**తిరుపతి/గూడూరు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** అందరికీ ఆప్తుడు, కల్మషం లేని గొప్ప వ్యక్తి, కష్టమన్న వారికి సాయం చేసే మహోన్నత వ్యక్తి ఎవరో కాదు మన మయూరి శ్యామ్ యాదవ్. గూడూరు పట్టణంలో పుట్టి ,పుట్టిన ఊరిలో తనకు చేతనైనంత సాయం చేయాలన్న గొప్పదనంతో ఎంతోమంది పేద విద్యార్థులకు, అనాధ శరణాలయాలకు ,దేవాలయాలకు, వృద్ధులకు ఎంతోమందికి సాయం చేస్తున్న దయా హృదయుడు మన శ్యామ్ యాదవ్. గూడూరు పట్టణంలోని మినీ గురుకులం పాఠశాల నందు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో ప్రతి నెల, ఆ నెలలో పుట్టినరోజు కలిగిన విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలను తానే స్వయంగా గురుకులం కి వెళ్లి విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసే విద్యార్థుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారు. ఇదే కాకుండా పట్టణంలోని వృద్ధాశ్రయాలు, అనాధశ్రయాలకు తనవంతుగా ప్రతినెల పండ్లు ,బియ్యం తదితర వస్తువులు అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్న వ్యక్తి మన మయూరి శ్యామ్ యాదవ్. ప్రపంచ యన్ జి ఓ దినోత్సవం పురస్కరించుకుని శ్రీ కృష్ణ సేవా సమితి దాతృత్వంతో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మినీ గురుకులంలో పిల్లలకు జన్మదిన వేడుకలు నిర్వహించటం చాలా సంతోషాన్నిచ్చిందని శ్రీ కృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ ,కడివేటి చంద్రశేఖర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ సభ్యులు వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, నాగేంద్ర, విజయ్, మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తుగా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

- హర్షం వ్యక్తపరిచిన లబ్ధిదారులు
- పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక 9వ వార్డు ముక్కపాటి కాలనీలో శనివారం జరిగిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పించన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి పాల్గొన్నారు.మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు కూటమి నేతలతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజల సంక్షేమమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి సమయానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పెన్షన్ పొందిన వృద్ధులు, విధవలు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు హర్షధ్వానాలతో అభినందనలు తెలియజేశారు.ఆదివారం కావడంతో ముందుగానే పెన్షన్లు అందజేయడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా 73వ రామకోటి మహోత్సవం

- సీతారామ నామస్మరణతో మారుమోగిన వాసవి మార్కెట్ రామాలయం
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు వేద ఆశీర్వచనం



**నందిగామ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** పట్టణంలోని వాసవి మార్కెట్ రామాలయంలో సీతారామ నామ సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 73వ రామకోటి మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. మహోత్సవంలో భాగంగా భక్తులు భజనలు, సీతారామ నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.ఈ కార్యక్రమానికి హాజరైన తంగిరాల సౌమ్యకు వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి విశిష్టత, రామనామ మహిమ, రామకోటి మహోత్సవం ప్రాముఖ్యత గురించి వారు వివరించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, రామనామ స్మరణ మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యమైనదని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని అన్నారు. సీతారామ నామ సంకీర్తన సంఘం నిర్వాహకులను ఆమె అభినందించారు. స్థానిక ప్రజలు, భక్తులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# పిల్లలో ఉన్న నైపుణ్యం వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఉపయోగం - టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల





**గుడివాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** చిన్న పిల్లలో దాగి ఉన్న నైపుణ్యం వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయాని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. శనివారం స్థానిక సత్యనారాయణపురంలోని కెవి కామర్స్ కళాశాలలో నెల్లూరు రవీంద్రభారతీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ ఎగ్జిబిషను గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల హెచ్ఓడి ఎ.జవహర్‌బాబుతో కలసి టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు ప్రారంభించారు. ఈ సందుర్భంగా పిల్లలు తయారు చేసిన పలు పరికారలను, వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మన దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా ఎన్నో ప్రయోగలు చేసి ప్రజలకు ఉపయోగ పడ్డారన్నారు. అయన సేవాలను గుర్తించిన అనాటి ప్రభుత్వం దేశ రాష్ట్రపతిగా నిమించడం జరిగిందన్నారు. విద్యార్థులు అయనను అదర్శంగా తీసుకుని ముందుకు నడవలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.సీతమహాలక్ష్మి, కెవి కామర్స్ ప్రిన్సిపల్ కోమ్ము వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చింతపాడు హైస్కూలులో సైన్స్ ఫేర్







**కైకలూరు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** చింతపాడు హైస్కూలులో శనివారం సైన్స్ ఫేర్ ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు హెచ్.ఎం. బలే భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. సైన్స్ మాస్టర్లు కె. శంకరరావు మరియు ఆర్. యోహాను విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనల ప్రాముఖ్యతను వివరించారు. సందర్శక ఉపాధ్యాయులుగా జి.వి.ఎస్. రామాంజనేయులు, జి. వెంకటేశ్వరరావు,ఎస్.వి. నాగేశ్వరరావు, నోబెల్ గారు నాగేష్, లక్ష్మీ ,శాంతి , పార్థు, పి.ఎస్.ఎమ్. విజయ నిర్మలా , వెంకటరమణ, ఉషారాణి, గాయత్రి, సవ్య లు హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి అభినందించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, ఆరోగ్య పరిరక్షణ, సాంకేతిక ఆవిష్కరణలపై రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామస్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనలను అభినందిస్తూ ఉపాధ్యాయులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమం పాఠశాలలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# చిన్నారుల సృజనాత్మకకు అద్దం జాతీయ సైన్స్ దినోత్సవం

## -శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడ మోహనరావు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సృజనాత్మకతతో తయారుచేసిన పరికరాలను శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత మేడం మోహన రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్ సివి రామన్ చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 19 28 ఫిబ్రవరి 28న సర్ సివి రామన్ కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి సాటి చెప్పారని దేశంలో సైంటిఫిక్ టెంపర్ రీచర్చి ఇన్నోవేషన్ ను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 28వ తేదీన మనమందరం ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా 19 30 సంవత్సరంలో ఆయనకు నోబెల్ బహుమతి లభించింది అని చెప్పారు. సివి రామన్ అసలు పేరు చంద్రశేఖర్ వెంకటరామన్ అని 18 88 నవంబర్ 7వ తేదీన తిరుచినాపల్లి సమీపంలోని అయ్యన్ అయన్ పేటాయ్ గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారని ఆయన తండ్రి భౌతిక శాస్త్ర అధ్యాపకులు కావడంతో కుమారుడైన ఆయనకు కూడా భౌతిక శాస్త్రం వైపు కుతూహలం పెంచుకునేలా చేసిందని చెప్పారు. చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న ఆయన నా పన్నెండవయ్యాట జ నిలిచారని 18 వేటనే క్రాంతికి సంబంధించిన ధర్మాలపై ఆయన పరిశోధనా వ్యాసం లండన్ నుండి వెలువడే ఫిలసాపికల్ మ్యాగ్జన్ లో వెలువడిందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలు కూడా చురుకుగా ఇష్టంగా చదువుకోవాలని కన్నవారికి ఉన్న ఊరికి చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు హర్ష మరియు దీప్తి, హై స్కూల్ ప్రిన్సిపాల్ వి రమణ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను విడనాడాలి



**పోడూరు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** మానవ వికాసంలో సైన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని హెడ్మాస్టర్ కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. చింతలగరువు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నేషనల్ సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ప్రయోగాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ భారతీయ ప్రముఖ శాస్త్రవేత్తలలో సర్.చంద్రశేఖర వెంకట రామన్( సర్. సి.వి.రామన్) ఒకరు.ఈయన 1928 వ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన 'రామన్ స్కాటరింగ్' గా పిలవబడే 'రామన్ ఎఫెక్ట్ థియరీ' ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ దృగ్విషయాన్ని ప్రపంచానికి అందజేసిన రోజైన ఫిబ్రవరి 28వ తేదీని భారత ప్రభుత్వం 'జాతీయ వైజ్ఞానిక దినోత్సవం' గా ప్రకటించింది. నాటినుండీ ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదిని పండుగగా జరుపుకోవడం జరుగుతుందని, సైన్స్ ని నమ్మాలనీ, మూఢనమ్మకాలను విడనాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు, ట్రైనీ టీచర్ కే. సాయి లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన వితరణ..



**గూడూరు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి దాతృత్వంతో "ప్రగతి సేవా సంస్థ" ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 8 గంటలకు"ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం" నందు అన్నదాన వితరణలి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ, శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్తంగా గతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని అందులో భాగంగా ప్రపంచ ఎన్జీవో దినోత్సవం పురస్కరించుకొని వృద్ధులకు మంచి భోజనం అందజేయడం జరిగిందని తెలియజేశారు. సేవా తత్పరులు "మయూరి" శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రగతి సేవ సంస్థ శ్రీకృష్ణ సేవా సమితి ఇద్దరు సహితంగా ఎన్నో కార్యక్రమాల్ని నిర్వహించామని ఇంకా ముందు ముందు మంచి కార్యక్రమాల్ని నిర్వహిస్తామని, ఇలాంటి కార్యక్రమంలో పాలుపంచుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రగతి సేవా సంస్థ ట్రెజరరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు మామదూరు రాదయ్య, వాచ్ షాపు రాము, కుమార్ నాయుడు, కృష్ణ రెడ్డి, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపాలెం హైస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం....



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా డాక్టర్ సి వి రామన్ చిత్ర పటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.సైన్స్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్,దుర్గా జ్యోతి ఆర్ధ్వర్యం లో విద్యార్థులు రకరకాల సైన్స్ నమూనాలు తయారుచేశారు.ఇవి పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ నిర్వహించి ,విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సిబిషన్ పలువురు గ్రామస్థులు, విద్యార్థులు తిలకించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, మురళీకృష్ణ, ప్రభ, రేఖ, త్రివేణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతలగరువులో ఘనంగా టైలర్స్ డే




**పోడూరు,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ప్రపంచ దర్జీల దినోత్సవంని పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోను, సమీప టైలరింగ్ షాపులోను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కొల్లాబత్తుల సూర్య కుమార్ మాట్లాడుతూ ఏలియాస్ హోవే రూపొందించిన ఆధునిక కుట్టుమిషన్ కి 1846 ఫిబ్రవరి 28న పేటెంట్ లభించడంతో ప్రతి సంవత్సరం ఈ రోజుని ప్రపంచ దర్జీల దినోత్సవంగా నిర్వహిస్తారని అన్నారు. ఆధునిక యుగంలో మానవులకు అందాన్ని, హుందాతనాన్ని కల్పించడంలో దస్తులు, వాటిని మనిషికి తగినట్టు కుట్టడంలో దర్జీ లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అందుకే అందరూ టైలరింగ్ ని ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగ రాజు, ట్రైనీ టీచర్ కే. సాయి లక్ష్మి, టైలర్లు గెద్దాడ ఆంజనేయులు, సూరయ్యగారి మహేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన - ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటాను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి పెన్సన్ దారుడు కృతజ్ఞాతలు తెలపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం పట్టణంలో పలు వార్డులు నియోజవర్గంలో పలు ప్రాంతాలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ నగదు అందుకునేటప్పుడు లబ్ధిదారులు మోములో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, నాయకులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామను "దోపిడి" చేస్తున్న "లోటా" లాటరీ

## బడా ఏజంట్లకు అరెస్టులు ఉండవా...?

### సామాన్యులు నుండి ప్రభుత్వ ఉద్యోగుల వరకు లాటరీ మాఫియా బాధితులే..





**నందిగామ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లు,తిమింగిలాన్ని వదలి పిత్తపరికలను పట్టుకున్నట్టుగ ఉంది నందిగామ అధికారుల పరిస్థితి.నిషేధిత లాటరీలను దొరల్లా ఏజంట్లును ఏర్పాటు చేసుకుని కోట్లకు పడగలెత్తుతున్న బడా బాదుషాలను వదిలి పొట్ట తిప్పలకోసం కమీషమన్లకు కక్కుర్తి పడి టిక్కెట్లును అమ్ముకుంటున్న చిన్న,చిన్న వాళ్లను అదుపులోకి తీసుకుని విచారణ పేరుతో ఇబ్బందులు పెట్టటం చూస్తుంటే సదరు అధికారులు బడా బాదుషాలతో ఎంత వరకు మిలాఖాత్ అయ్యారో తెలుస్తుందని పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

**నిషేధిత లాటరీలు:-** దోచుకోవటానికి ఏ పేరైతేనేమి భూటాన్ రాష్ట్ర లాటరీ టిక్కెట్లు తంగం,నల్లనేరమ్,కుమరన్ ఇలా వివిధ పేర్లతో నిషేధించబడిన లాటరీ నంబర్లలను చిన్న చిన్న స్లిప్‌లలో వ్రాసి అమ్మకాలు సాగిస్తారు సదరు బడా ఏజంట్లు.చచ్చి చెడి పొరపాటున సదరు టిక్కెట్టుకు బహుమతి వచ్చినట్లేతే అప్పుడు చుక్కలు చూపిస్తారు ఈ పెద్ద ఏజంట్లు.అధికారుల పేరు చెప్పి బహుమతిలో సగానికి పైగ పైకం కట్ చేసి చేతికి అందటంతో తినీ తినక లేనిపోని అశలకు పోయి టిక్కెట్లు కొన్న సామాన్యుడి పరిస్థితి కుడితోలో పడ్డ ఎలుక చందంగా మారుతుంది.

**ప్రస్తుత లాటరీ టిక్కెట్లు :-** ఊసరవెల్లి రంగులు మార్చుకున్నట్టు నేడు సిక్కిం లోటాగా రంగు మార్చుకుని రోజూవారి కూలీలను దోచుకుంటున్నారు బడా బాదుషాలు.దారుణమైన విషయం ఏమంటే సదురు లోటా పేరుతో చలామణి అవుతున్న లాటరి లోకల్ ఏజంట్ల క్రియేషన్ అవటం.ఉదయం 11గంట లకు,మధ్యాహ్నం 12గంట లకు,సాయంత్రం 6గంటలకు సిక్కిం లోటా లాటరీ పేరుతో మరియు మధ్యాహ్నం 3గంటలకు భూటాన్ లాటరీ పేరుతో ప్రతి గంట సామాన్య కూలీలతో పాటు లాటరీ జూదానికి బానిసైన ప్రభుత్వ ఉద్యోగస్తుల వరకు ఎవ్వరినీ వదలి పెట్టకుండా దోచుకుంటున్నారు.సదరు నిషేధిత లాటరీ టిక్కెట్ల బడా ఏజంట్లును వదిలి జీవన భృతి కోసం కమీషన్లపై అమ్ముకుంటున్న వారిని అదుపులోకి తీసుకుని విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేయటం సమంజసం కాదని ప్రజలు అధికారులకు హితవుపలుకుతున్నారు.

**బడా బాదుషాలకు అరెస్టులు ఉండవా..?:-** గత వారం రోజులుగ పట్టణంలో నిషేధిత లాటరీ టిక్కెట్లపై సోషల్ మీడియా వేదికగ చర్చలు,వార్తలు వస్తున్నప్పటికి మూలవిరాట్‌లను అదుపులోకి తీసుకోక పావటంతో పోలీసుల తీరుపై ప్రజలు పలు అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు.ముఖ్యంగా కంచికచర్లకు చెందిన బాదుషాపై గతంతో సిటీ కమీషనర్ వరకు ఫిర్యాదులు వెళ్లిన సంధర్భాలు లేకపోలేదు.ఏది ఏమైన గత వారం రోజులుగ లాటరీ టిక్కెట్ల అమ్మకాలు లేక పోవటంతో సామాన్య,మధ్య తరగతి కుటుంబాలు ప్రశాంతంగ జీవనం సాగిస్తున్నారు.చిన్న చిన్న వ్యాపారస్తులను కాకుండా బడా బాదుషాలను సరైన విధానంతో కట్టడి చేసి లాటరీ మహమ్మారీ నుంచి నందిగామను కాపాడవలసినదిగా పట్టణ ప్రజలు ముక్తకంఠంతో పోలీసు వారిని కోరుకుంటున్నారు.

# నెల్లూరు రవీంద్రభారతి స్కూల్ లో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో-2026

## ఆకట్టుకుంటున్న సైన్స్ నమూనాలు





**విజయవాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ప్రజల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కల్గించటానికి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరింపబడిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా విజయవాడ సత్యనారాయణపురంలోని నెల్లూరు రవీంద్రభారతి స్కూలులో శనివారం ఘనంగా నిర్వహించారు.సైన్స్ ఎక్స్‌పో-2026 పేరుతో 1 నుంచి పదో తరగతి వరకూ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సైన్స్ నమూనాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి.చంద్రయాన్ -3, హైడ్రాలిక్ బ్రిడ్జి, కంటి, గుండె నమూనాలు, ఐకానిక్ టవర్,ప్రకృతి, పర్యావరణం, ప్లాస్టిక్, ఆహార పదార్థాల కల్తీ, పర్యావరణం పరిరక్షణ-ఆవశ్యకత, జనాభా పెరుగుదల, గాలి, నీరు, వాయు కాలుష్యం, సోలార్ పవర్, సముద్రపు నీటి వినియోగం, అలవాట్లు- ఆహారాలు-వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ పథకాలు-రాజ్యాంగం పరిధిలోని చట్టాలు, గణితం సులభంగా నేర్చుకునే టిప్స్, మానవ శరీరం-తెలుసుకునే విధానం తదితర అంశాలపై రూపొందించిన ప్రాజెక్టు అంశాలు బాగా ఆకట్టుకున్నాయి. గుండె లో ఉండే భాగాలు వాటి వివరాలు సైతం తనదైన శైలిలో 8వ తరగతి విద్యార్థులు వివరించారు. ఇన్నోవేషన్ అద్భుతం నేటి అత్యాధునిక టెక్నాలజీ క్వాంటమ్ గురించి కూడా నెల్లూరు రవీంద్ర భారతి విద్యార్థులకు అవగాహన ఉండటం అత్యద్భుతమని ఎస్ఆర్ఎస్‌వి బిఇడి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.స్వరూప అన్నారు. సైన్స్ పిల్లల్లో సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించేలా ఇక్కడి ఉపాధ్యాయులు కృషిచేస్తుండటం అభినంద నీయమన్నారు. తయారుచేసిన ప్రాజెక్టులన్నీ పర్యావరణహితంగానే ఉండటం, ఎక్కువ ఖర్చు లేకుండా విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించేందు కు ఇలాంటి వినూత్న ప్రయోగాలు దోహదపడతా యని వివరించారు.టీడీపీ 33వ డివిజన్ ఇన్‌ఛార్జి, బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు గార్లపాటి విజయకుమార్ మాట్లాడుతూ పుస్తకం లోని పాఠాలు చెప్పటమే కాకుండా ప్రయోగాలు చేయటం ద్వారా విద్యార్థులు కూడా శాస్త్రవేత్త లుగా మారేలా ప్రోత్సహిస్తుండటం ఎంతో మంచి దన్నారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులను చాలా విజ్ఞానదాయకంగానూ, శాస్త్రీయతను పెంచేలా ఉన్నాయని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుతున్న విద్యార్థులకు సైన్స్‌లో చక్కని విద్యను అందించటం ప్రథమ ప్రాధాన్యతగా చూస్తున్నామని విజయ వాడ సత్యనారాయణ పురంలోని నెల్లూరు రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ యడవల్లి రాధ అన్నారు. సైన్స్‌పై ఆసక్తి కల్పించటం, పరిశీలనా శక్తి పెంపొందించటం, శాస్త్రీయ దృక్పథం అలవర్చడం, సృజనాత్మకత పెంపొందింపజేసేలా తమ కృషి ఉంటోందన్నారు. శాస్త్రీయ విద్యను అందిస్తే మన విద్యార్థులు నైపుణ్యం గల శాస్త్రవేత్తలుగా, సాంకేతిక నిపుణులుగా తయారవుతారన్నారు. సైన్స్‌పై విశ్వాసాన్ని నింపుకోవటమే కాక ప్రజల్లో అవగాహన కల్పించేవారుగా ఉంటారన్నారు. పిల్లల్లో సైంటిఫిక్ టెంపర్‌ను అలవర్చుతున్నామన్నారు. తద్వారా ఏ సమస్య ఎదురైనా శాస్త్రీయ పద్ధతి లోనే ప్రయత్నించి పరిష్కరించుకుంటారన్నారు. అలాంటి ఆలోచనను, దృక్పథాన్ని, జీవన విధానాన్ని, స్వభావాన్ని కల్గివుంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవుల సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ



పంటలు చేతికి వచ్చిన తర్వాత వాడుక భాషలో చలకలో బాయి దగ్గర కుటుంబ సభ్యులు, సమీప బంధువులు తో కలిసి చేసుకునే సంబరమే "ఉప్పలమ్మ" పెట్టుకోవడం , ఈ పండగలో మొక్కులు తీర్చుకుని వారి కుటుంబాలతో పాటు కులలకతీతంగా సమాజం రాష్ట్రం, దేశం బావుండాలని అమ్మవారిని అందరి హితం కోరి పూజిస్తారు.. తెలంగాణ, నల్గొండ జిల్లా అర్వపల్లి మండలం డి.కొత్తపల్లి గ్రామం మా అమ్మ పుట్టిన ఊరులో ఉప్పలమ్మ పండగ లో పాల్గొనడం ఒక మధురానుభూతి...

**శ్రీనివాస్ యాదవ్ పెద్దిబోయిన**
స్టేట్ జనరల్ సెక్రటరీ
అఖిల భారత యాదవ మహాసభ, ఆంధ్రప్రదేశ్...

## చేతి వృత్తుదారులకు కూటమి ప్రభుత్వం చేయూత - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం చేతి వృత్తులు చేసుకునే వారికి చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక టైలరింగ్ బజార్‌లో పట్టణ టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ టైలర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి వెనిగండ్లరాము హాజరై టైలర్స్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా టైలర్ సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానమన్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, రామిధేను వేణు, పంద్రాజు సాంబయ్య, పట్టపు చిన్న, సయ్యద్ గఫార్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, అసోసియేషన్ నాయకులు రసూల్ బేగ్, చలపాక సత్యనారాయణ, జన్ను శ్రీనివాసరావు, వడాలి నరసింహారావు, ముమ్మిలేటి మంగరాజు, చలసాని ఉమారాణి, పిన్నమనేని కవిత, సాన పద్మావతి, రెడ్డి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష కేవలం భాష మాత్రమే కాదు మన సంస్కృతి గవర్నర్ కంభంపాటి హరిబాబు





**అమలాపురం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** తెలుగు భాష కేవలం ఒక భాష మాత్రమే కాదని మన సంస్కృతి, సంప్రదా యాలు, చరిత్ర, సాహిత్యం, కళలు,మన అస్తిత్వానికి ప్రతీకని ఒరి స్సా గవర్నర్ కంభం పాటి హరి బాబు అన్నారు. శనివారం స్థానిక కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణం నందు కిమ్స్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ సంస్థల అధినేత చైతన్య రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో తొలి రోజున శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజ లను ఒక వేదికపైకి తీసు కువచ్చి, తెలుగు భాషా వైభవాన్ని చాటిచెప్పడం ఈ మహాసభల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మాతృ భాష తెలుగు భాష మన గౌరవానికి ఐక్యతకు ఆధా రమన్నారు.తెలుగు భాషను పరిరక్షించడం అభివృద్ధి చేయడం ప్రతి తెలుగు వ్యక్తి గత బాధ్య తగా భావించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఐక్యంగా ఉండాలన్నారు. తెలుగు సాహిత్యం, సంగీతం, నాటకం, కళలను ప్రపంచానికి పరిచయం చేయాలన్నారు. యువతలో తెలుగు పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించాల న్నారు.మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు ఇచ్చిన స్ఫూర్తితో తెలుగు భాష నిలిస్తేనే మన సంస్కృతిక తరాలకు అందించడం మన కర్తవ్యంగా భావించాలన్నారు. ప్ర పంచ తెలుగు మహాసభల ప్రాముఖ్యతను తెలుగు భాషా సౌరభాన్ని చాటి చెప్పాలన్నారు. భాష, అస్తిత్వం తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించబడే ప్రపంచ తెలుగు మహాస భలు ప్రతి తెలుగువాడికి ఒక పండుగ వంటివన్నా రు." దేశభాషలందు తెలుగు లెస్స" అన్న నానుడిని నిజం చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సభల ప్రధాన లక్ష్యమ న్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రసంగి స్తూ ప్రాచీన తెలుగు సాహి త్యం నుండి నేటి ఆధునిక సాహిత్యం వరకు జరిగిన పరిణామాలు, గుర్తు చేసుకుని మాతృ భాష పరిరక్షణకు దృష్టి కేంద్రీకరించాలన్నారు. తెలుగు భాష సాహిత్య సంస్కృతుల సమ్మేళనమే ఈ మహాసభలు అన్నారు. కూచిపూడి నృత్యం, జాన పద కళలు, తెలు గువారి విశిష్ట జీవనశైలిని ప్రపంచానికి పరిచయం చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో తెలుగును ఎలా ఉపయోగించాలి కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లలో తెలుగు వినియోగాన్ని పెంపొం దించే మార్గాలను మరిం తగా అన్వేషించాలన్నారు. ఇతర దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారు తమ మూలాలను మర్చిపోకుండా, వారి తదుపరి తరాలకు తెలుగు భాషను ఎలా అందించాలో ఈ సభల ద్వారా చర్చ జరగాలన్నారు., శాసన మండల చైర్మన్ మోసేన్ రాజు ప్రసంగిస్తూ వెయ్యి సంవత్సరాల నాటి తెలుగు భాష చస్తే జాతి చస్తుందన్న పెద్దల మాటను గుర్తుంచుకోవాలన్నారు. తెలుగు కేవలం ఒక సంభా షణ మార్గం మాత్రమే కాదు, అది మన ఆత్మగౌర వమన్నారు. పిల్లలకు అమ్మభాషలోని తియ్యం దనాన్ని రుచి చూపించడం మన బాధ్యత అన్నారు. ముత్యాల వంటి అక్షరాలు, తేనెలొలికే పదాలు మన తెలుగు సొంతమన్నారు. ఈ మహాసభలు మనల్ని మన భాషా మూలాల వైపు మళ్ళించి,తెలుగు వెలుగులను దశదిశలా వ్యాపిం పజేయాలని కోరుకుందా మన్నారు. స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు ప్రసంగిస్తూ తెలుగు భాషకు స్వర్గీయ ఎన్టీ రామారావు అత్యంత ప్రాధాన్యత కల్పించారన్నారు. ప్రపంచ తెలుగు మహా సభలు దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారిని ఒకే వేదిక పైకి తీసుకురావడం, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలను కాపాడి తెలుగు మాతృభాష విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను సంఘటితం చేసి, భాషా గర్వం, సాంస్కృతిక జాగృతిని పెంపొందించాలన్నారు. గరికపాటి నర సింహారావు ప్రసంగిస్తూ తెలుగు భాష ఔన్నత్యం, ప్రాచీన సాహిత్యం, జానపద సంస్కృతిని అంతర్జాతీయ ప్రేక్షకులకు పరిచయం చేయాలన్నారు. సాహిత్య గోష్టులు, పత్రికల సమీక్షలు, భాషా పరిశోధన సమావేశాలు, కవి సమ్మేళనాలు, పత్రికా సమావేశాలు ద్వారా తెలుగు భాష ఉన్నతికి పాటుపడాలన్నారు. తెలుగు నిఘంటు, సాహిత్య గ్రంథాల ప్రదర్శనలు, కొత్త పదజాలం అభివృద్ధి గురించి చర్చలు నిర్వహించాలన్నారు. ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన తెలుగు ప్రియులందరినీ ఈ గొప్ప సాహిత్య దినోత్సవ సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు. తల్లి భాష అయిన తెలుగు కేవలం మాట్లాడే భాష మాత్రమే కాదని, మన సంస్కృతి, సంప్రదాయం, చైతన్యానికి ప్రతీకని ప్రపంచ తెలుగు మహా సభలు అంటే తెలుగు భాషా వైభవాన్ని నలుది క్కులా వెల్లడించే ఒక జాతీయ,అంతర్జాతీయ సందర్భమన్నారు.తెలుగు సంస్కృతి, సాహిత్యం, సంగీతం, నృత్యం, చలన చిత్ర కళలను ఒకే చోట సమైక్యం చేసి తెలుగు ప్రియులు,సాహితీ పండితులు, కళాకారులు తెలుగు భాషా వైభవాన్ని చర్చిస్తూ, పంచుకుంటూ, భవిష్యత్తుకు గమ్యాన్ని నిర్దేశించాలన్నారు. భాష అంటే కేవలం అక్షరాలు, పదాలు మాత్రమే కాదని, సంస్కృతి , సమాజ చైతన్యం. తెలుగు భాష శతాబ్దాల పాటు రామా యణం,కావ్యాలు, కీర్తనలు,కవిత్వం, రూపకాలు, చలనచిత్రాల ద్వారా మన భావాలను, విలువలను ప్రపంచానికి చాటిందన్నారు. పద్మశ్రీ పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రపంచ తెలుగు మహాస భలు యువతకు ఒక ప్రత్యేక సందేశాన్ని ఇవ్వాలన్నారు "తెలుగు భాషను ఆధునిక ప్రపంచ సందర్భానికి అనుగుణంగా నేర్చుకుని గౌరవిస్తూ విస్తృత ప్రచారం చేస్తూ భవిష్యత్ తరాలు తెలుగుతో పాటు, నేటి సాంకేతిక ప్రపంచంలో పోటీపడాలన్న సందేశం ఈ సభల ద్వారా ఇవ్వాలని సూచించారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన తెలుగు దీప్తులు తెలుగు భాషా వైభవాన్ని గుర్తు చేసుకుంటూ. విదేశాల్లో ఉన్న తెలుగు వారు తమ సంతతికి తెలుగు నేర్పిస్తూ,సాంస్కృతిక బంధాన్ని నిలుపుకోవాలన్నారు. అటువంటి అంతర్జాతీయ సందర్భంలో నిలిచిన ఈ మహా సభలు మన జాతీయ, భాషా గౌరవాన్ని మరింతగా పెం చుతాయన్నారు. ప్రభుత్వంస్వచ్ఛంద సంస్థలు, టీచర్లు, తల్లిదండ్రులు అందరి సహకా రంతో మాత్రమే తెలుగు భాషకు భవిష్యత్తు ఘనంగా ఉంటుందని. ఈ మహా సభల ద్వారా ప్రతి ఒక్కరూ సంకల్పించాలన్నారు. ప్రతి ఇంటిలోను, ప్రతి ఉపాధ్యాయుని వద్దను, వారి ప్రతి విద్యార్థి మనసులోనూ తెలుగు భాష గర్వంగా నిలిచేలా తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు.మన తల్లి భాష అయిన తెలుగు సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటే ఈ మహాసభలు మన సమాజాన్ని, యువతను, సాహిత్య ప్రపంచాన్ని ఒక మెట్టు ముందుకు తీసుకువెళ్లే ప్రయాణంగా మారాలని కోరారు.మాతృ భాషను మర్చిపోకూడదనీ సినీ నటులు కథ రచయిత తనికెళ్ల భరణి అన్నారు ప్రతి విద్యార్థికి ప్రపంచాన్ని శాసించే శక్తిని ఇచ్చేది గురువు మాత్రమే అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రు లకు వాత్సల్యం ఉండొచ్చు గాని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇచ్చేది మాత్రం గురువు మాత్రమే అన్నారు. టీచర్ వృత్తి పవిత్రమైనది భయ పెట్టకుండా విద్యార్థులకు విద్యను ఉపాధ్యాయులు భోదించాలని సూచించారు. తోటి తెలుగువారి మధ్య సౌభ్రాతృత్వం, సామాజిక ఐక్యత బలపరచడానికి చర్చలు, సంభాషణ కార్యక్ర మాలు.ఫలవంతంగా నిర్వ హించాలన్నారు. భాషా ఐక్యత, సాహిత్య వికాసం, సంస్కృతి ప్రదర్శన, ఆధ్యాత్మిక సామాజిక చర్చలు అనే నాలుగు ప్రధాన అంశాల చుట్టూ ఈ మహాసభలలో సుదీర్ఘమైన చర్చలు చేపట్టి మాతృ భాష తెలుగు భాషను విశ్వవ్యాపితం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బ రాజు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లీ ఫార్మా అధ్వర్యంలో బాస్కర్ విద్యానికేతన్ లో ఉచిత వైద్య శిబిరం

● ఎముకల దృఢత్వానికి నాణ్యమైన ఆహారం తీసుకోవాలి ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.





**గాజువాక/విశాఖపట్నం,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** నేటి అధునిక ప్రపంచంలో ఆహారం తీసుకోవడంలో చాల మంది శ్రద్ధ వహించడం లేదని,మనిషి జీవన విధానంలో నాణ్యమైన,ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంపై దృష్టి పెట్టాలని,త ద్వారానే మనిషి ఆరోగ్యంగా ఉంటాడాని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం లీ ఫార్మా లిమిటెడ్ మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా విశాఖపట్నంలోని గాజువాకలో ఉన్న భాస్కర్ విద్యానికేతన్ స్కూల్‌లో , శనివారం కౌమారదశలో ఉన్న విద్యార్థుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో సుమారు 150 మంది విద్యార్థులు హాజరైయ్యారు. వారికి ఈ వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించి, నిపుణులైన వైద్యులు మరియు పోషకాహార నిపుణులచే సలహాలు అందించారు.ప్రదానంగా ఎత్తు మరియు బరువు, నడుము మరియు తుంటి కొలతలు, చేతి పట్టు బలం, పై చేయి చుట్టుకొలత, ట్రైసెప్స్ స్కిన్‌ఫోల్డ్ మందం, హిమోగ్లోబిన్ పరీక్ష ఫ్లెమింగో బ్యాలెన్స్ టెస్ట్ మరియు ట్యాపింగ్ టెస్ట్ డాక్టర్లు మరియు న్యూట్రిషనిస్టు సంప్రదింపులు తదితర పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సరోజిని మరియు జయలక్ష్మి , డాక్టర్ రాధిక , పోషకాహార నిపుణులు మాధురి మరియు క్రాంతి, జి.ఎన్.ఎమ్ భాగ్యలత మరియు లీ ఫార్మా లిమిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు. వైద్యులు మరియు పోషకాహార నిపుణులు విద్యార్థుల నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి తగిన సూచనలు మరియు సలహాలు ఇచ్చారు.

# ఒక్కరోజు ముందే అవ్వ తాతలు కళ్ళల్లో ఆనందం... ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్....

**కృత్తివెన్ను,ఫిబ్రవరి 28 (వార్తాప్రభ) :** ఒక్కరోజు ముందే అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం వెల్లి విరిసిందని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ అన్నారు. మార్చి మొదటి తారీకు ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందే పెన్షన్లను కూటమి ప్రభుత్వం పంపిణీ కి సిద్ధం చేసిందని ఎమ్మెల్యే అన్నారు. శనివారం బంటుమిల్లి మండలంలోని అర్తమూరు, బంటుమిల్లి, ములపర్రు గ్రామాలలో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.ప్రజల మంచి కోసం ఎప్పుడూ ఆలోచించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమాన్ని నిరంతర ప్రక్రియగా మార్చారు. ఆయన ప్రణాళికల ఫలితంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, డి సి చైర్మన్ బొర్రా కాశి, బీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్, బంటుమిల్లి



కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఇల్లూరి లీలా కృష్ణ, మైనారిటీ నాయకుడు నజీర్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# అతి భారీకాయానికి అడ్డుకట్ట!!

**● సిమ్స్ వేదికగా బారియాట్రిక్ సర్జరీపై అవగాహన ● వైద్య కళాశాలలో ఘనంగా సిపిడి కార్యక్రమం ● ఊబకాయంపై వైద్య నిపుణుల మేధోమధనం ● యశోద హాస్పిటల్స్ డాక్టర్ జైదీప్ నేత ప్రత్యేక ఉపన్యాసం ● ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వంలో విజయవంతమైన సదస్సు ● పోస్టర్ ప్రజెంటేషన్లతో అలరించిన వైద్య విద్యార్థులు విజేతలకు బహుమతుల ప్రదానం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో "క్రాకింగ్ ది కోడ్ ఆఫ్ ఒబేసిటీ: ఫ్రమ్ మాలిక్యూల్స్ టు మెడిసిన్" అనే అంశంపై ఒక ముఖ్యమైన నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి సిపిడి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఊబకాయం యొక్క మూల



కారణాలు, నివారణా చర్యలు అలాగే అత్యాధునిక చికిత్సా పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ సదస్సు కొనసాగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేందర్ మార్గదర్శకత్వంలో, డాక్టర్ ప్రదీప్ చంద్ర సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ బారియాట్రిక్ సర్జన్ డాక్టర్ జైదీప్ నేత ముఖ్య అతిథిగా హాజరై, అధునాతన శస్త్రచికిత్స విధానాలు, వాటి ఫలితాలపై కీలక ఉపన్యాసం చేశారు. ఊబకాయం నియంత్రణకు వివిధ వైద్య విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సిమ్స్ ఫ్యాకల్టీ సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సదస్సుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నుండి వైద్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్ల కోసం నిర్వహించిన పరిశోధన పోస్టర్ పోటీ అందరినీ ఆకట్టుకోగా, ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వైద్య విద్యార్థులు, నిపుణుల నుండి ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించడంతో సదస్సు విజయవంతమైంది.

# డ్రగ్స్ బారిన భవిష్యత్తు చీకటి మయం

**యువత అత్యుత్తమ లక్ష్యాలతో ముందుకు సాగాలి**

**కేతనకొండలోని ఆర్.కె ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(వార్తా ప్రభ ప్రతినిధి):**డ్రగ్స్ బారిన పడితే జీవితం నాశనమేనని, ప్రతిఒక్కరూ డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత అత్యుత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండలో ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, పోలీసుశాఖ ఉన్నతాధికారులతో కల్సి డ్రగ్స్ పై దండయాత్ర పేరుతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి రాజశేఖరబాబు డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంపై ప్రజాప్రతినిధులను, ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తూ అందరినీ చైతన్య పరుస్తున్నారని పేర్కొన్నారు. 36 రోజులు 500 కిలోమీటర్లకు పైగా డ్రగ్స్ పై దండయాత్ర పేరుతో సైకిల్ యాత్ర చేసిన మహిళా పోలీసులు రేవతి, హైమావతి, శైలజ, త్రివేణి, ఉషారాణిలను ప్రత్యేకంగా అభినందించారు. డ్రగ్స్ బారినపడి తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మత్తు పదార్థాలు వినియోగించడం నేరమన్నారు. ఒక్కసారి డ్రగ్స్ ఊబిలోనికి దిగితే బయటపడటం ఎవరి చేతుల్లో ఉండదన్నారు. వారి కుటుంబాలకు కూడా దూరం అవుతారని అన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగం పట్ల విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడకుండా నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.




# అరుదైన జీవితాలను ఆవిష్కరించిన రచయిత రాసాని

**-పుస్తకావిష్కరణ సభలో వక్తల ప్రశంస**



**తిరుపతి :ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ కవి, కథ, నవలా, నాటక రచయిత డా. వి.ఆర్. రాసాని తన రచనల్లో అరుదైన జీవితాలను ఆవిష్కరించారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన ఇటీవల ముద్రించిన 'సీమయవనిక' నాటకాల బృహద్గ్రంథం, యాచక, గిరిజన, సంచార జాతులపై రాసిన 'నాలుగో నాటకం', కథల సంపుటీ, చిత్తూరు మాండలిక భాషలో రాసిన 'మావూరి కథలు'పుస్తకాల ఆవిష్కరణ – పరిచయసభ ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాలులో శనివారం అట్టహాసంగా జరిగింది. ఆచార్య పి.సీ. వెంకటేశ్వర్లు సభాధ్యక్షత వహిస్తూ, ఎవరూ గమనించని సామాజిక వర్గాల వారి బాధల్ని రికార్డు చేసిన అరుదైన రచయిత రాసాని అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ సాంస్కృతిక శాఖాధ్యక్షులు ఆచార్య బి.మురళీధర్ రచనని యజ్ఞంలా భావించుకునే వాళ్లు తప్ప ఇన్ని ఉత్తమ రచనల్ని మామూలు మనుషులు చేయలేరని చెప్పారు. సీమయవనిక లోని శ్రవ్య, దృశ్య నాటికల గురించి చెబుతూ రాసాని స్వయంగా నటుడు, నాటక రచయిత, నాటక ప్రయోక్త కావడం వల్లనే గొప్ప నాటకాలని రాశాడన్నారు. తనకు తెలిసిన విభిన్న జీవితాలు గురించి ఏది రాసినా విశ్వజనీనమైన సందేశాన్ని తన నాటకాల ద్వారా ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాసాని అని సీనియర్ కవి, పరిశోధకుడు ఆచార్య నాగోలు కృష్ణారెడ్డీ కొనియాడారు. ఆ తర్వాత గిరిజన సంచార తెగల గురించి రాసిన 'నాలుగో నాటకం' కథల సంపుటాన్ని, ప్రముఖ కథకుడు, సీనియర్ జర్నలిస్టు డా. ఆర్ ఎం. ఉమామహేశ్వరరావు సమీక్షిస్తూ నక్కల వారిగురించి పయనం, దొమ్మర్ల గురించి అదృశ్యం విధ్వంసం, ఎలుగ్గొడ్లోళ్ల గురించి 'నాలుగో నాటకం' వంటి అరుదైన కథలు రాసిన విశిష్టత రాసానిది అన్నారు. చిత్తూరు మాండలికంలో రాసిన మావూరి కథల్లోని హాస్యాన్ని, సుందరమైన ఒకప్పటి పల్లెల వాతావరణాన్ని ఆవిష్కరించిన కథలు మావూరి కథలు అని కొత్వాలు అమరేంద్ర చెప్పారు. రాసాని కథలను ముద్రించిన బాలా బుక్స్ ప్రత్యూష ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఈ సభను ఎస్వీయూ సాంస్కృతిక శాఖ కన్వీనర్ పత్తిపాటి వివేక్ నిర్వహించారు. కార్యక్రమంలో మూరిశెట్టి గోవిందు, జి.ఎస్.ప్రసాద్, నాగార్జున, ఏనుగు అంకమనాయుడు, ఆదిశేషు, ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, ఆర్టిస్టు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఇదే సెనేట్ హాలులో మధ్యాహ్నం సాహితీ వేత్తలు రాసాని, మల్లేశ్వరరావు, కొత్వాలు అమరేంద్ర. కృష్ణారెడ్డి, బాలా ప్రచురణకర్త ప్రత్యూష లాంటి సాహితీవేత్తలతో విద్యార్థులు పుస్తకాలు పైన చర్చ సాగించారు. ఈ సందర్భంగా బాలా పుస్తక ప్రచురణ వారు ఏర్పాటు చేసిన పుస్తకప్రదర్శన వచ్చిన జనాన్ని విశేషంగా ఆకర్షించింది. పుస్తకాలు కూడా ఎక్కువగా అమ్ముడు పోవడం విశేషం.

# వేల్పుల గుంటలో మంత్రి 'ఆనం' కు ఘన స్వాగతం



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం వేల్పులు గుంట గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కు శాలువాలు కప్పి భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్ర ,సాంకేతిక రంగాలలో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**● యల్ బి ఆర్ సి ఈ ప్రసిడెంట్ శ్రీనివాసరెడ్డి ● లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు ● ప్రథమ స్థానం సాధించిన కుంటముక్కల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు ● రెండో స్థానాన్ని దక్కించుకున్న మైలవరం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ● వివేకానంద స్కూల్ విద్యార్థులకు మూడో స్థానం**





**మైలవరం:ఫిబ్రవరి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాస్త్ర ,సాంకేతిక రంగాలలో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ, అందుకు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు దోహదం చేస్తాయి లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల జాతీయ సేవా పథకం మరియు ఐఇటిఇ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను కళాశాల ప్రసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవడం ద్వారా విజ్ఞాన దాయక సమాజం ఏర్పడుతుందని ఆ దిశగా ఉపాధ్యాయులు తమ భోదన పద్దతులలో అటువంటి విలువలకు ప్రాధాన్యతను ఇవ్వాలని మరియు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచన ధోరణి , తార్కిక దృష్టి ఏర్పడటానికి వైద్య వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ హైస్కూల్ స్థాయిలో పిల్లలలో ఉన్న ప్రతిభ పాటవాలను వెలికి తీయడానికి , మేధాశక్తి ని పెంపొందిచుకోవడానికి అలాగే వారికి సైన్స్ యొక్క గొప్పతనాన్ని తెలియపరచడానికి ఈపోటీ లను నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ కాలం నుంచి ఆధునిక కాలం వరకు అభివృద్ధి చెందింది అంటే దానికి సైన్స్ కారణమని , సైన్స్ కత్తి వంటిదని దానికి రెండు వైపులా పదును ఉంటుందని తెలిపారు. ఈ పోటీలు 10 అంశాలలో జరిగాయని పోటీలలో మైలవరంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అలాగే ప్రైవేట్ స్కూల్స్ లో చదివే విద్యార్థిని విద్యార్థులు 47 టీమ్ లు పార్టిసిపేట్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవ పథకం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్,ఇంచార్జ్ ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి, డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ .ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

**సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో విజేతలు వీరే :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో జి కొండూరు మండలం కుంటముక్కల గ్రామ శివారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. వీరికి రూ. 5వేలు నగదు ప్రశంసా పత్రం అందజేశారు. రెండో బహుమతి మైలవరం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థు లు సొంతం చేసుకోగా వీరికి రూ. 3వేలు నగదు, ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే మైలవరం పట్టణంలోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు రూ. 2వేలు నగదు తోపాటు ప్రశంసా పత్రం అందించా రు. నాల్గోవ బహుమతి కింద మొరుసుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.1000 నగదు అందజేశారు. జూనియర్ కేటగిరీలో మొదటి మరియు రెండవ బహుమతులను ఎస్.ఎస్.కె హైస్కూల్ విద్యార్థులకు కైవసం చేసుకున్నారు. వీరికి కళాశాల నుంచి సర్టిఫికెట్స్ మరియు సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్ లు అందచేశారు.

# కోటప్రోలు కృష్ణ నేతృత్వంలో వాడవల్లి లో బిజెపి బూత్,శక్తి కేంద్రాల పునరుద్ధరణ కార్యక్రమం.



**ముదినేపల్లి ఫిబ్రవరి 28 (వార్తా ప్రభ)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముదినేపల్లి మండలంలో గ్రామాల పర్యటన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర పార్టీ మార్గదర్శకాలు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ సూచనలతో, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటనలు చేపడుతున్నారు. గ్రామాల పర్యటనతో పాటు ప్రజా సమస్యలను తెలుసుకొని, పోలింగ్ బూత్‌లు మరియు శక్తి కేంద్రాల పునరుద్ధరణ, సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9వ గ్రామంగా వాడవల్లి గ్రామంలో పర్యటన, సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామస్తులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వాటర్ ట్యాంక్‌కు ఫిల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా వృద్ధాప్య పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, పీఎం కిసాన్ నిధులు పడటంలో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. ఈ అంశాలను సంబంధిత ప్రజాప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడవల్లి సర్పంచ్ సుధాబత్తుల రమణ,మండల బీజేపీ నాయకులు కొల్లిపర నాగరాజు, వత్తుమిల్లి ప్రసాద్,చిట్టూరి శివప్రసాద్, రెడ్డి నాగలక్ష్మి, మొవ్వ ఫణీంద్ర, పసుపులేటి నరసింహారావు, బండారు పాండు రంగారావు,తాత వెంకటేశ్వరరావు,బి.మణికంఠ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన కంచర్లపల్లి సత్యనారాయణ

**జనసేన పార్టీ కృష్ణజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ**



**కోడూరు,ఫిబ్రవరి28 (వార్తా ప్రభ) :**సమాజంలో ఎంతో గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఆవృత్తికే కంచర్లపల్లి సత్యనారాయణ వన్నె తీసుకువచ్చారని జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. శనివారం నాడు కోడూరు మండల పరిధిలోని స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కంచర్లపల్లి సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుముడి సాయిబాబు పాల్గొన్నారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన సత్యనారాయణ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు కృషి చేశారని,విద్యతోపాటు విద్యార్థులకు ప్రస్తుత సమాజం పట్ల వ్యవహరించాల్సిన తీరుతున్నల గురించి ఎంతో చక్కగా చెప్పే వారని, ఎంతో సౌమ్యులుగా,నిడంబరంగా ఉంటూ, అనునిత్యం విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేందుకు సత్యనారాయణ విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ– లలిత కుమారి దంపతులను బండ్రెడ్డి రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, ఎస్సై చాణిక్య, మండల విద్యాశాఖ అధికారులు టి వి ఎం రాందాస్, కమ్మిలి నాంచారయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెండు ఉమామహేశ్వరరావు, జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఎంపిటిసి తిమ్మన వెంకట నాంచారయ్య, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెన్న గజేంద్రరావు, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, లైన్స్ క్లబ్ అధ్యక్షులుపూత బోయిన సీతారత్న సాయి బాబు,ఆవుల బసవయ్య, కాగితల సుదర్శన్ రావు, మెండు అర్జున్ రావు, అన్నం యోగానంద్,కాగిత రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లోని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**ఘనంగా కొండపల్లిలో రవీంద్రభారతి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు**





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28 (వార్తా ప్రభ ప్రతినిధి):**విద్యార్థులు ప్రగతి దిశగా ముందడుగు వేస్తూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని, వారి కలలను సాకారం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచించారు. కొండపల్లిలోని రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన శనివారం పాల్గొని ప్రసంగిస్తూ 16 మందితో ప్రారంభమై 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో 25వేల మంది విద్యార్థులతో రవీంద్ర భారతి సంస్థ ముందుకు సాగడం గొప్ప విషయమన్నారు. కొండపల్లి రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు సృజనాత్మకత, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను బోధిస్తూ ఉందన్నారు. విద్యార్థులు మార్కులు, ర్యాంకులే కాకుండా మంచి విలువలు, సంస్కారం, కట్టుబాట్లతో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని పిలుపునిచ్చారు. మంచి ఆశయాలు ఏర్పరచుకొని నిబద్ధతతో కృషి చేసి ఉజ్వల భవిష్యత్తును సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సమయస్ఫూర్తి, తెలివితేటలు, పట్టుదల, కార్యదీక్ష, ఓర్పు, నిశిత పరిశీలన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు వారి అభిరుచికి అనుగుణంగా ఎంచుకున్న వివిధ రంగాలపై తగిన తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, స్కూల్ ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరి, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 28 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం వేల్పులు గుంట గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకం కింద ఉచితంగా 22 మంది పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరైనాయని ఈ మేరకు గ్యాస్ స్టవ్ సిలిండర్లను అందజేశారు. ఈ మేరకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పొందిన మహిళలు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు రాజవోలు సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి ఆత్మకూరు ఆర్డీవో బీ పావని డిఆర్డీఏ పిడి నాగరాజకుమారి ఎంపీడీవో ప్రసన్నకుమారి సర్పంచ్ విజయలక్ష్మి నియోజకవర్గ టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి వెంగయ్య జనార్దన్ నాయుడు పులిమి సుధాకర్ రెడ్డి మండలంలోని టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడు మండల పరిషత్ లో సర్పంచులకు సన్మానం

**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 28(వార్తాప్రభ)** తమకు గౌరవ వేతనం గత మూడు సంవత్సరాలుగా ఇవ్వకపోగా గౌరవం కూడా లేకుండా పోయిందని బాపులపాడు ఎం పి పి యరగోర్ల నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం బాపులపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎం పి పి నగేష్ అధ్యక్షతన ప్రారంభమైంది. సమావేశం ప్రారంభం లోనే వై ఎస్ ఆర్ కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీ ఎం పి టి సి లు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చి కార్యాలయం అవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. గ్రామాల్లో ప్రోటోకాల్ అసలు పాటించటం లేదని ఇంతకన్నా గోరం మరొకటి లేదన్నారు. సమావేశం బాయికట్ అనంతరం మార్చి నెలలో పూర్తి కానున్న సర్పంచ్ లకు ఎం డి ఓ, జోగేశ్వరావు, ఎం పి పి, నగేష్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి కొమరవల్లి గంగాభవానీ, వైస్ ఎం పి పి చందు రమా దేవి,ఎం పి టి సి సభ్యులు పాల్గొన్నారు.

